జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 79 | విశాఖపట్నం | శనివారం 26 నవంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00




## అకాల వర్షాలతో..

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం



అమరావతి: రైతులకు ఎప్పుడూ అండగా నిలబడతామని ఏపీ సర్కార్ మరోసారి చెప్పకనే చెప్పింది. గోదావరి వరదలు, అకాల వర్షాలు.. ఇతర వైపరిత్యాల కారణంగా పాడైన పంటకు నష్టపరిహారం అందించేందుకు సిద్ధమైంది. గొప్ప విషయం ఏమిటంటే.. సీజన్ ముగియక ముందే పరిహారం అందించబోతుంది. నవంబర్ 28వ తేదీన పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45,998 మంది రైతులకు చెందిన 60,832 ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నట్లుగా ప్రభుత్వం గుర్తించింది. ఇందులో 14 జిల్లాల పరిధిలో 24,199 మంది రైతుల 26,540 ఎకరాల్లో ఉద్యాన పంటలు(ఉల్లి, కూరగాయలు, అరటి) దెబ్బతినగా.. 20 జిల్లాల పరిధిలో 21,799 మంది అన్నదాతల 34,292 ఎకరాల్లో వ్యవసాయ పంటలు( వరి, పత్తి, వేరుశనగ, పెసర) పాడయినట్లు ఐడెంటిఫై చేసింది. ఎక్కువగా కోనసీమ జిల్లాలో 12,886 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. పంట నష్టపరిహారానికి అర్హులైన రైతుల జాబితాలను ఇప్పటికే ఆర్బీకేలలో ప్రదర్శిస్తున్నారు. ప్రజంట్ 2022-23లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 45,998 మంది అన్నదాతలకు ఈ నెల 28న రూ. 39.39 కోట్లు ఇవ్వనున్నారు. అదే రోజు బకాయి ఉన్న సున్నా వడ్డీ నగదు కూడా నవంబర్ 28న రైతులకు బకాయి ఉన్న సున్నా వడ్డీ నగదు సైతం సీఎం జగన్ జమ చేయనున్నారు. 2020-21 రబీ సీజన్‌కు సంబంధించి 2.54 లక్షల మందికి రూ. 45.22 కోట్లు, 2021 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 5.68 లక్షల మందికి రూ. 115.33 కోట్లు సున్నా వడ్డీ అకౌంట్లో వేయనున్నారు. ఈ నగదు సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తారు జగన్. మీరు అర్హుల్లో కాదో రైతు భరోసా కేంద్రానికి వెళ్లి చెక్ చేసుకోవచ్చు.

## ఈ ఏడాది ఆఖరి

# ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో..

### పీఎస్ఎల్వీ సీ-54 కౌంట్‌డౌన్ ప్రారంభం



నెల్లూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగానికి సిద్ధమయింది. ఈరోజు ఉదయం 11.56 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి PSLV-C54/EOS-06 ప్రయోగాన్ని చేపట్టనుంది. దీనికి సంబంధించిన అనుసంధాన ప్రక్రియను రెండు రోజుల క్రితం చేపట్టిన శాస్త్రవేత్తలు తాజాగా రిహార్సల్స్ ను విజయవంతంగా పూర్తి చేశారు. కాగా ఈ ఉదయం 10.26 నిమిషాలకి రాకెట్ ప్రయోగానికి కౌంట్ డౌన్ ప్రారంభమైందని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ పేర్కొన్నారు. రేపు సరిగ్గా 11.56 గంటలకు రాకెట్ ప్రయోగం చేయనున్నట్టు ఆయన తెలిపారు. పీఎస్ఎల్వీ సీ-54 రాకెట్ ద్వారా 9 ఉపగ్రహాలను నింగిలోకి పంపుతున్నామన్నారు. కాగా డిసెంబర్ నెలలో అగ్నికుల్ ప్రయివేటు సంస్థ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. అలాగే 2023 ఫిబ్రవరి నెలలో జీఎస్ఎల్వీ - మార్క్-3 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టనున్నామన్నారు. కాగా కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యాక రాకెట్ నాలుగో దశ, రెండో దశలో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను చేపట్టనున్నారు. షార్ నుంచి ఇది 87వ ప్రయోగం. పీఎస్ఎల్వీ రాకెట్ సిరీస్‌లో 56వ ప్రయోగం. అలాగే ఈ ఏడాది ఇస్రో చేపట్టనున్న ఆఖరి ప్రయోగం ఇదే.

## 400 రోజులు 4 వేల కిలోమీటర్లు

# లోకేష్ పాదయాత్ర



అమరావతి: 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది. సాధారణ ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నరే ఉండటంతో ఇప్పటినుంచే పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా 2023, జనవరి 27 నుంచి రాష్ట్రమంతటా పాదయాత్ర ద్వారా ప్రజల్లో ఉండేందుకు నారా లోకేష్ రెడీ అయ్యారు. మంగళగిరిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రకటించారు. తెలుగు దేశం పార్టీకి కంచుకోటగా మారిన మంగళగిరిని కాపు కాసే బాధ్యత కార్యకర్తలు తమ భుజాన వేసుకోవాలని నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. **(మిగతా 2లో..)**

# పాడు చేసిన ప్రకృతి తిరిగిరాదు: సిపిఐ నారాయణ



విశాఖ: ఎట్టకేలకు సీపీఐ నారాయణ విశాఖ రుషికొండను సందర్శించారు. గతంలో రుషికొండ పర్యటనకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రుషికొండను చూసేందుకు అనుమతించాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. దీంతో శుక్రవారం ఆయన రుషికొండను పరిశీలించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. కోర్టు అనుమతితో రుషికొండలో జరుగుతున్న నిర్మాణాల ప్రాంతాన్ని సందర్శించినట్లు తెలిపారు. కోర్టు ద్వారా అనుమతి కోరితే.. గతంలో తాను దేశంలో లేని సమయం చూసి అనుమతి ఇచ్చారని తెలిపారు. కోర్టు అనుమతి పొందాక కూడా మరో మూడు నెలలు ఎందుకు పట్టిందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. బయట అనుకుంటున్నట్లు అక్కడ సీఎం కార్యాలయం లాంటి ఏర్పాట్లు ఏమీ కనిపించలేదని పేర్కొన్నారు. అక్కడ విలాసవంతమైన నిర్మాణం మాత్రం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి సిద్ధంగా వచ్చిన కొండను మాత్రం నాశనం చేసి.. కొండను చెక్కి పిలకలా వదిలేశారని చెప్పారు. అక్కడ ఏం కట్టినా సరే.. పాడు చేసిన ప్రకృతి మాత్రం తిరిగి రాదన్నారు. నేనైతే ప్రకృతిని రేప్ చేసినట్లుగానే భావిస్తానని వ్యాఖ్యానించారు. అయినా రుషికొండపైకి మీడియా ప్రజాప్రతినిధులను అనుమతిస్తే తప్పేంటి? కొంతమంది మంత్రుల మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్న మాటల వల్లే ఈ రాద్ధాంతం అని చెప్పుకొచ్చారు. సుమారుగా 50 ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఇప్పటికే కొన్ని పూర్తి చేశారని.. మరి కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. అందులో రూమ్స్.. విల్లాస్.. సమావేశ మందిర నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే సిబ్బంది ఉండేందుకు మాత్రం ఎలాంటి ఏర్పాట్లు జరగడంలేదని వివరించారు. కోర్టు నుంచి తాత్కాలికంగా నిర్మాణాలకు అనుమతి తెచ్చామని అధికారులు చెప్పినట్లుగా నారాయణ మీడియాకు తెలియజేశారు.



# ఏపీ సీఎస్ గా జవహర్ రెడ్డి..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సీఎస్ గా జవహర్ రెడ్డి ఎంపికయ్యే అవకాశముంది. ప్రస్తుతం జగన్ ప్రత్యేక సీఎస్ గా ఉన్న జవహర్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా సీఎస్ కాబోతున్నట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా ప్రస్తుత ప్రభుత్వ చీఫ్ తీవ్ర అనారోగ్యంతో ఉన్న సంగతి తెలిసిందే. అలాగే ఆయన పదవీకాలం కూడా త్వరలో ముగియనుండడంతో ఏపీ కొత్త సీఎస్ నియామకంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోకస్ చేశారు. ఈ నేపథ్యంలోనే జవహర్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సిఎస్ గా నియామకం చేసేందుకు జగన్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# లిక్కర్ స్కామ్ బీజేపీ అల్లిన కథ: ఢిల్లీ డిప్యూటీ సీఎం



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కలకలం రేపిన లిక్కర్ స్కామ్ బీజేపీ అల్లిన కథేనని ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి బీజేపీ ఒక కథను అల్లి, తన ఇంట్లో సోదాలు నిర్వహించిందని ఆయన ఆరోపించారు. మనీశ్ సిసోడియాను బీజేపీ మోసపూరితంగా ఇరికించిందనడానికి ఇవాళ రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటే సాక్ష్యమని చెప్పారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఇవాళ సీబీఐ దాఖలు చేసిన తొలి చార్జిషీట్‌లో కేసులో ఏ1గా ఉన్న మనీశ్ సిసోడియా పేరు లేదు. దాంతో సీబీఐ తనకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లుగా భావించాలని ఆయన పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నర్, చీఫ్ సెక్రెటరీ ద్వారా ఢిల్లీ సర్కారుకు వ్యతిరేకంగా బీజేపీ తప్పుడు రిపోర్టు తయారు చేయించిందని సిసోడియా అరోపించారు. ఇప్పుడు మనీశ్ సిసోడియాకు క్లీన్ చిట్ లభించినందున లెఫ్టినెంట్ గవర్నర్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, కేసులో సిసోడియాకు క్లీన్ చిట్ ఇవ్వలేదని సీబీఐ పేర్కొన్నది. చార్జిషీట్‌లో పేరు లేనంత మాత్రాన అయనకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు కాదని, ఆయనపై ఇకపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపింది.

# రాబోయే ఐదేండ్లు గడ్డుకాలమే : జై శంకర్



న్యూఢిల్లీ : రాబోయే ఐదేండ్లు భారత్ సహా ప్రపంచం గడ్డు పరిస్థితులను ఎదుర్కోనుందని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. రాబోయే అర్ధ దశాబ్ధంలో దీటుగా ముందుకు సాగేందుకు భారత్‌కు సమర్ధవంతమైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నా భారత్ మెరుగైన స్థితిలోనే ఉందని, ప్రపంచానికి దిక్సూచీలా భారత్ ఉంటుందని ఐఎంఎఫ్ గుర్తించిందని ఓ వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు సంక్లిష్టంగా మారితే భారత్‌కు గడ్డుకాలం తప్పదని అన్నారు. రాబోయే ఐదేండ్లలో ఆర్ధిక సునామీ తప్పదని, ఈ క్రమంలో మనకు దీటైన నాయకత్వం అవసరమని జైశంకర్ స్పష్టం చేశారు. సరైన వ్యవస్థలను గాడిలో పెట్టి సంక్లిష్ట పరిస్థితులను విశ్వాసంతో ఎదుర్కొని సరైన జడ్జిమెంట్‌తో మనం ముందుకెళ్లాలని అన్నారు. ఆర్ధిక వ్యవస్థను నిశితంగా పరిశీలిస్తూ సంస్కరణల అమలుతో గడ్డు కాలాన్ని ఎదురీదాలని చెప్పుకొచ్చారు. ప్రపంచ చోదక శక్తిగా భారత్ పట్ల ప్రపంచం ఇదే దృక్పధాన్ని కలిగిఉందని అన్నారు. భారత్ వృద్ధి రేటు కొనసాగుతుందని ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.



# ఏడాదిలో మూడు పంటలు పండించాలనే లక్ష్యం: చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు



అమలాపురం: నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిది: గురువారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయపు సమావేశపు హలులో నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తొలి సాగు నీటి పారుదల సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టరు హిమాన్సు శుక్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో తూర్పు మధ్య డెల్టాలో మొత్తం సుమారుగా 3,07,436 ఎకరాల విస్తీర్ణంలో నమోదైన ఆయకట్టు ఉందని దీని లో వరి విస్తీర్ణం 2,65,081 ఎకరాల్లో ఉందని తెలిపారు. జిల్లాలో త్రాగు సాగు నీరు అవసరాలకు ప్రస్తుతం గోదావరి నదిలో నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రబీ సాగుకు నీరు సరఫరాలో ఎటువంటి సాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉండవన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సీఎం నిర్ణయంతో జిల్లాలో ఖరీఫ్ పంటకు జూన్ మానం నుండి సాగునీటిని విడుదల చేయడంవల్ల విపత్తులు తుఫాన్ల ముప్పు బారిన పంటలు నష్టపోకుండా కాపాడుకో గలిగామన్నారు. ఏడాదిలో మూడు పంటలు పండించాలనే లక్ష్యంతో రెండవ పంటగా రబీకి ఈ నెల 30 వ తేదినే ధవళేశ్వరం బ్యారేజ్ ద్వారా 2,65,081 ఎకరాల ఆయకట్టుకు కాలువల ద్వారా సాగునీటిని అందిస్తామన్నారు. రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సలహాత మండలి సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవసర మైన వ్యవసాయ యాంత్రీకరణ సస్యరక్షణ సాగునీటి యజమాన్యం వంటి అంశాలపై అవగాహన కల్పి స్తున్నారన్నారు. రైతు సంక్షేమాన్ని కోరుతూ విత్తు నుంచి విక్రయం వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుకు భరోసాను కల్పిస్తుందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటల కొనుగోలుకు ఆర్.బి.కె లలో చర్యలు ప్రవేశ పెట్టారన్నారు. మూడో పంటకు ముఖ్యమంత్రి ఆలోచన మేరకు ఫలప్రదమ%శీ% అయ్యా అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. రైతులు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన వినూత్న కార్యక్రమాలైన ఈ-క్రాప్ బుకింగ్,ఈ కేవైసీ, పెట్టుబడి సాయం,విత్తనం నుండి విక్రయం వరకు భరోసా, రైతు భరోసా కేంద్రాలు వంటి కార్య క్రమాలు అమలు ద్వారా భారత దేశంలోనే అగ్ర బాగాన నిలిచిందన్నారు రబీలో కాలువల ద్వారా త్రాగు, సాగు నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా కార్యాచరణ ప్రణాళికల ద్వారా తూడు తొలగింపు ప్రక్రియ ఏజెన్సీల ద్వారా ముమ్మరంగా కొనసాగుతుందన్నా రు. రైతు సంక్షేమం కోరుతూ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లాలో రబీ సీజన్లో వరిసాగు చేసుకునేందుకు సాగు నీరు విడుదల నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు బ్యారేజ్ నుంచి సాగు నీటి విడుదల ఈనెల 30వ తేదీ నుండి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును వ్యవసాయశాఖ అధికా రులు సూచించిన సాగునీటి యాజమాన్య పద్ధతులు పూర్తిగా అవలంబించి పొదుపుగా వాడుతూ వారబంది విధానం ద్వారా కాలువ చిట్ట చివరి భూముల వరకు సాగునీరు అందేలా కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ రైతులకు ఏ విధమైన సాగునీటి సరఫరాలకు ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఎమ్మెల్సీ ఐ వి రావు మాట్లాడుతూ నీరు లభ్యత పుష్కలంగా ఉన్నప్పటికీ సరఫరా విధానంలో ఎక్కడ లోటుపాటు లేకుండా చూడాల్సిన బాధ్యత యంత్రాంగం పై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాలు అన్నదాతల కొరకు అమలు చేయడంతో పాటుగా సకాలంలో సాగునీటిని అందించి రైతుకు భరోసాగా నిలుస్తోందన్నారు. ఖరీఫ్ లో సాగు నీరు సకాలంలో సరఫరా చేయడం మూలంగా ఆశాజనకంగా దిగుబడులు వచ్చాయన్నారు. రబీలో ఆయకట్టు లో సాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్న%శీ% కాకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో సాగునీటిని అందించనున్నారన్నారు. రబి సీజన్లో సమర్ధ నీటి యజమాని పద్ధతి ప్రకారం వంతులు వారీగా నీటిపారుదల విధానం అవలంబించి పొదుపుగా వాడుకోవాలని సూచించారు నీటి ఎద్దడి సమయాలలో డ్రైనేజీలపై అడ్డుకట్ట వేసి ఆయిల్ ఇంజిన్ ద్వారా పంట భూములకు వంతులు వారి విధానంలో సాగునీటి సరఫరా చేయాలన్నారు వసంతవాడ పంపింగ్ స్కీం ద్వారా సుమారు 2000 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, పేరవరం పంపి స్కీంకు అత్యవసర మరమ్మత్తులు నిమిత్తం 20 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు ఆపరేషన్ అండ్ మేనేజ్మెంట్ కింద ప్రతిపాదించిన 63 పనులు త్వరగా పూర్తిచేసి కాలువలను శుభ్రపరచాలని ఆదేశించారు. ఎఫ్ డి ఆర్ కింద చేపట్టిన నాలుగు డ్రెడ్జింగ్ పనులు ఏజెన్సీలను నియమించాలన్నారు.

# కులమత వర్గ వైషమ్యాలు విభేదాలను తొలగించేందుకు చాపకుడు సిద్ధాంతం

## పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి.): కుల మత వర్గ, వైషమ్యాలు విభేదాలను తొలగించి సర్వ మతాన్ని ప్రోత్సహించే విధంగా చాపకుడు సిద్ధాంతాన్ని బ్రహ్మనాయుడు స్థాపించారని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో నిర్వహిస్తున్న వీరుల తిరుణాల సందర్భంగా మూడో రోజు చాపకుడు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి, పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయులు, మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శివ శంకర్ రెడ్డిలతో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు ప్రవేశపెట్టిన చాప కూడా సిద్ధాంత ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి చాపకుడు కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ సుమారు 850 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కులమతాలకు అతీతంగా ఐదు రోజులపాటు కార్యక్రమాలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. మూడో రోజు చాపకుడు కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. ఎక్కడెక్కడ నుంచో వీరాచార్యులు ఈ కార్యక్రమానికి హాజరవడం గొప్ప విషయం అన్నారు. స్థానిక శాసన శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కారంపూడి లో పల్నాటి వీరుల తిరునాళ్ల కు గొప్పగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాటి వైభవాన్ని సంస్కృతి సంప్రదాయాలను విస్తృతంగా తెలియపరచిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించేందుకు కృషి చేసిన అవసరం ఉందన్నారు. పల్నాడు చరిత్ర ప్రజలందరూ తెలియఎ రచవలసిన ఆవశ్యకతను గుర్తించాలన్నారు. 850 సంవత్సరాల క్రితం జరిగిన పల్నాటి యుద్ధాన్ని పురస్కరించుకొని మతసామరస్యానికి చిహ్నంగా ఇప్పటినుండి పల్నాటి ఉత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు. చుట్టుప్రక్కల పది జిల్లాల నుంచి కూడా ప్రజలు పాల్గొని పల్నాటి వైభవాన్ని గుర్తు తెచ్చుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్నాటి పౌరుషం చాటి చెప్పే విధంగా ఒకసారి నిర్వహించుకోవడం జరుగుతున్నదని. ఉమ్మడి రాష్ట్రాలలోని వీరాచార్యులందరూ కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషం అన్నారు. 23వ తారీకు నుంచి ఐదు రోజులు పాటు రాయబారం, కోడిపోరు చాపకూడు, మంద పోరు వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. వచ్చిన భక్తులు ఆమె అమ్మ వాళ్ళ దీవెనలు ఆశీస్సులు పొందాలని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీ%ఓ%.శ 1182 సంవత్సరంలో జరిగిన పల్నాటి యుద్ధంలో వీరమరణం పొందిన యుద్ధవీరుల త్యాగాలను, ఆనాటి చారిత్రక ఘట్టాలను స్మరించుకుంటూ, సుమారు 830ఏళ్ల క్రితం జరిగిన ఆనాటి ఘట్టాలను ప్రతిబింబించే విధంగా నేటికి నిర్వహిస్తున్న ఈ పల్నాటి వీరారాధన ఉత్సవాలు ఎంతో ప్రసిద్ధి చెందినవి మరియు ప్రత్యేకమైనవి. ప్రజలు పల్నాటి యుద్దాన్ని ఒక ప్రవిత్రమైన యుద్ధంగా భావించి, యుద్ధంలో తమ పూర్వీకులు చూపిన సౌర్యపరాక్రమాలను తమ తరువాతి తరాలకు తెలియజేస్తుండటం అభినందించదగినది అన్నారు ఈ కార్యక్రమంలో పీఠాధిపతి చరణ్ చెన్నకేశవ, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసులు మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత వీరుల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం పీఠాధిపతి చరణ్ చెన్నకేశవ ఇంటికి పెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమావేశం

## ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు

తూర్పుగోదావరి జిల్లా :ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధపడాలని ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం జగ్గంపేట నియోజకవర్గం షాధి ఖాన ఫంక్షన్ హాల్లో జరిగిన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశానికి అధ్యక్షులుగా తూర్పుగోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్, ఎం ఆర్ పి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ వ్యవహరించారు.రాష్ట్ర వ్యాప్త పర్యటన భాగంగా ఈరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు వచ్చినట్లు తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికీ 8 ఏళ్లు అవుతున్నప్పటికీ వర్గీకరణ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి విస్మరించారన్నారు.వంద రోజుల్లో చేస్తామన్న వర్గీకరణ ఏమైందని ఆయన ప్రశ్నించారు.మాదిగలను నమ్మించి మోసం చేసిన ఏకైక పార్టీ బిజెపియే అని ఒక ప్రకటనలో తెలిపారు.బిజెపి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తమ మేనిఫెస్టోలో గతంలో పొందుపరచడం జరిగిందన్నారు.పండిట్ దీన్ దయల్ గారి ఆశయాలను కొనసాగించడ మంటే చిట్ట చివరగా ఉన్న ప్రతి పేదవాడికి అవకాశాలు లభించడమేనన్నారు. అలాంటి మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే విషయంలోబిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విప్లవ పార్టీలు అన్ని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ మద్దతును ప్రకటించినప్పటికీ మోడీ ప్రభుత్వం మాత్రం వర్గీకరణ విషయంలో ఒక్క అడుగు ముందుకు వేయకుండా మాదిగలను నిట్టనిలువున మోసం చేసిన పార్టీగా ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు.ఎలాంటి ఆర్థిక భారం పడని వర్గీకరణ విషయంలో బిజెపి ప్రభుత్వం ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తుందో అర్థం కావడం లేదన్నారు.ప్రజల నుండి ఎలాంటి డిమాండ్ లేకుండానే ఆర్టికల్ 370, రామ మందిరం సమస్య పరిష్కారం జీఎస్టీ, అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ఇవన్నీ కూడా తమకు అనుకూలంగా చేసుకున్నారని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ,రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు అందించారన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 3 సార్లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అన్ని రాజకీయ పక్షాల సంపూర్ణ మద్దతు తో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు.అలాగే 2000 నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ జరిగిన సమయంలో మాదిగ, రెల్లి ,ఉప కులాలకు 23 వేల ఉద్యోగాల లబ్ది జరిగినట్లు తెలిపారు. వర్గీకరణ కొట్టి వేసి నేటికీ 18 ఏళ్లు కావస్తుంది అన్నారు.మాదిగ, రెల్లి ,ఉప కులాలకు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉంటేనే వారి అభివృద్ధి



జరుగుతుంది .లేకుంటే మరింత పేదరికంలోకి ఈ కులాలు నెట్టు వేయబడతాయని పేర్కొన్నారు.మాదిగలను మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ముఖ్య సలహాదారు, మరియు ఎం ఈ ఎఫ్ జాతీయ సలహాదారు డాక్టర్ దూలపల్లి సుబ్బారావు మాదిగ ఎం ఎస్ పి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఇంచార్జ్ ముమ్మడివరం చిన్న సుబ్బారావు మాదిగ ఎం ఆర్ పి ఎస్ కాకినాడ జిల్లా కన్వీనర్ టి హేమంత్, ఎం ఆర్ పి ఎస్ రాజమండ్రి జిల్లా కన్వీనర్ గెడ్డం వినోద్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా కన్వీనర్ సవరపు భైరావు మూర్తి , ఎం ఆర్ పి ఎస్ జగ్గంపేట ఇంచార్జీ కె.వెంకటరమణ మరియు మండల, నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు

## సి.సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రక్షణ నిధి



విస్సన్నపేట, ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేట లోని బస్టాండ్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వెళ్ళే సి.సి రోడ్డుకు తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ,ముఖ్యంగా విస్సన్న పేటలో ని అన్ని ప్రాంతాల్లో రహదార్లు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోకేశ్వర రెడ్డి, ఎం పి.పి పిల్లి మేరీ వనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగ మల్లీశ్వరి, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు, అనుమోలు శివ బాజీ, సాదుపాటి కోటేశ్వరరావు,,పిల్లి రాజేష్, జాఫర్ బాబా, ఏం.పి.డి.ఓ ఎస్.వెంకట రమణ, ఎస్. ఐ పి.కిషోర్ పలువురు. ఏం.పి.టి.సి లు,సర్పంచ్ లు, వైఎస్సార్సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పి.యఫ్ సమస్యలను వెంటనే పరిష్కారించండి: ఎపిటిఎఫ్ (1938)



గుంటూరు:- ఉమ్మడి గుంటూరు జిల్లా పరిదిలోని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో గత రెండు సంవత్సరాల నుండి నమోదు కాకుండ పెండింగ్లో నున్న వాటిని వెంటనే నమోదు చేయాలనీ ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ,జిల్లా ముఖ్య కార్యనిర్వాహనాదికారి శ్రీ శ్రీ నివాసరెడ్డి గారిని కోరడమైనదనీ,జి ల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు తెలిపారు.అదే విదంగా ఇటీవల బదలి అయిన ఉపాధ్యాయులకు వారి ఖాతాలకు వెంటనే. జమచేయాలనీ ,మార్చి ,2022 నుండి ఉపాధ్యాయుల జీతాల నుండి మినహాయింపు చేసిన సోమ్ములను వారి ఖాతాలో జమచేయాలనీ కోరగా,శ్రీ యుత ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి గారు సానుకూలంగా స్పందించి,సంబందిత అదికారులను పిలిపించి,మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తామనీ హామీ ఇచ్చారు.అదే విధంగా జిల్లాపరిషత్ వెబ్సైట్ ను ఆఫ్ డేట్ చేస్తున్నామనీ,త్వరలో అన్ లైన్ లో ఉపాధ్యాయులు పరిశీలించుకునే విధంగా ఆఫ్ డెట్ చేయబడుతుందనీ తెలియ చేసారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ కట్టెబోయిన నరసింహారావు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ విజయానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ పి.రమేష్, సీనియర్ నాయుకులు శ్రీ యం.భాను, శ్రీ దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛంద సంపూర్ణ శరీర దానం తో పలువురికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన కొండపల్లి నాగరత్నం...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):తాను మరణించినా తన అవయవాలు దానం చేసి చిరంజీవిగా నిలిచి నలుగురికి ఆదర్శమయ్యారు విజయవాడ సీతారాంపురం నివాసి శ్రీమతి కొండపల్లి నాగరత్నం. 81 ఏళ్ల ఆమె గురువారం మరణించినా ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకుకు నేత్రాలను దానం చేశారు.శుక్రవారం రోజున మంగళగిరిలోని ఎన్నారై వైద్య కళాశాలకు శరీరం మొత్తం దానం చేయడానికి కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపినట్లు ఆమె కుమారుడు కొండపల్లి రవి తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రీభాయ్ ఫూలే ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్, విశాఖపట్నం చైర్ పర్సన్, పార్స్ ఎపి ఇంచార్జి గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ కొండపల్లి నాగరత్నం అందరికీ ఆదర్శం అని అవయవదానం వల్ల మరణించినా చిరంజీవులుగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా నాగరత్నం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైద్య విద్య యొక్క వివిధ అంశాలలో జ్ఞానాన్ని పొందడంలో మెడికోలకు సహాయం చేసినందుకు ప్రశంసించారు.

## లోకేష్ పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర ఉంటుందని కార్యకర్తలకు స్పష్టం చేశారు. అలాగే మంగళగిరిలోనే నాలుగు రోజుల పాటు పాదయాత్ర ఉంటుందని.. మిగిలిన రోజులు మాత్రం రాష్ట్రమంతా తిరగనున్నట్లు వెల్లడించారు. మంగళగిరిలో తనను ఓడించేందుకు జగన్‌రెడ్డి వాడే అన్ని ఆయుధాలను ధీటుగా ఎదుర్కోవటానికి ఇప్పట్నుంచే సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా నారా లోకేష్ పిలుపునిచ్చారు.నారా లోకేష్ ప్రకటనతో తెలుగు తమ్ముళ్లు ఫుల్ జోష్‌లో ఉన్నారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా 2014 ఎన్నికలకు ముందు 'వస్తున్నా... మీ కోసం' అంటూ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు అదే తరహాలో నారా లోకేష్ కూడా 2024 ఎన్నికలే లక్ష్యంగా ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.

## మత్స్యకారులకు నాదెండ్ల, బొమ్మిడి పరామర్శ



నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో కలిసి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు, జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ శ్రీకాకుళం జిల్లా పర్యటనలో పాల్గొంటున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు శుక్రవారం శ్రీకాకుళం నియోజకవర్గంలోని కె. మత్స్యలేశం గ్రామంలో పర్యటించి ఇటీవల పాకిస్తాన్ లో చిక్కుకుని కేంద్ర ప్రభుత్వ దౌత్యంతో భారతదేశానికి తిరిగివచ్చిన మత్స్యకారులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ వారికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మనోహ,ర్ బొమ్మిడి నాయకర్ వెంట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బందెల రవీంద్ర, తోట నాని, యడ్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన పొత్తూరి




నరసాపురం, నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో అమరావతిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో గతంలో నిర్వహించిన సర్వేలో తెలుగుదేశం పార్టీ మూడో స్థానంలో ఉందని ప్రస్తుతం తాజాగా నిర్వహించిన సర్వేలో పార్టీ ప్రథమ స్థానంలో ఉందని నియోజకవర్గంలో సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేస్తున్నారని ప్రశంసించారని సభ్యత్వ నమోదులో మరింత చురుకుగా పనిచేసి సభ్యత్వాల నమోదు సంఖ్యను పెంచాలని సూచించారని పొత్తూరి రామరాజు తెలిపారు.

## 29వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల జిల్లా ప్రజాపాలననవంబర్. 25. స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం,వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్నందు నేడు 29వ రోజు కర్లపాలెం మండలం పెద గొల్లపాలెంకు చెందిన పమిడి భాస్కరరావు మనుమరాలు పమిడి జశ్విత సాయిపుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు దాతలతో కలిసి అన్నవితరణ చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ గారు..పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలను సత్కరించిన నరేంద్ర వర్మ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి మం డలంలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మీద మండల పరిషత్ సర్వసభ్య సమావేశంఎంపీపీ షేక్ మాలక్ బషీర్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహన్ రావు హాజరైనారు ఈ కార్యక్రమంలోమండలానికి సంబంధించి పలు అభివృద్ధి పనులు ఇతరత్రా అంశాలపై చర్చించిన ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి ,వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జున రావు , వెలగలేటి రాణి ,కంచికచర్ల గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత ,ఎంపీడీవో ,ఎమ్మార్వో రాజకుమారి త దితరులు పాల్గొన్నారు.

## మాచర్ల కళాకారుల కాలనీకి మౌళిక వసతులు కల్పించాలి



పల్నాడు జిల్లా, మాచర్ల ప్రజాపాలన ప్రతినిధి: – మాచర్ల మండల తాసిల్దారు గారికి మరియు మాచర్ల మున్సిపాలిటీ కమిషనర్ గారికి వినతి పత్రం ఇస్తున్న నూతన బీఎస్పి పార్టీ నాయకులు. భారత్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏపీ తెలంగాణ ఇన్చార్జి జెట్టిపాలెం వెంకటేష్ జాంబవ రాజు గారి సారధ్యంలో మాచర్ల పట్టణంలో 7 , 8 వ వార్డు కళాకారుల కాలనీ ఎర్రగడ్డ ప్రాంతంలో నివాసముంటున్న ఎస్సీ ఎస్టీ బహు కళాకారులందరూ కళాకారుల కాలనీకి నిధులు మంజూరు చేయాలని సీసీ రోడ్లు డ్రైనేజీ కొత్తగా కరెంటు ఫోల్స్ స్తంభాలు తాగునీరు బోరు వీధిలైట్లు మంజూరు చేయాలని అక్కడ నివాసముంటున్న ప్రజలు భయంతో గురవుతున్నారు అడవిలో ఉన్న పాములు తేళ్లు విష సర్పాలు సంచరిస్తున్నాయి స్థానిక ఎమ్మెల్యే గారికి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారికి ప్రభుత్వ అధికారులకు ఎన్నోసార్లు అర్జీలు వినతి పత్రాలు అందించాం న్యాయం జరగలేదు మున్సిపల్ చైర్మన్ గారికి కూడా ఎన్నోసార్లు అర్జీలు సమర్పించాం ఎస్సీ ఎస్టీ సమ్మేరియ ప్రాంతంలోని ప్రాంతాన్ని గుర్తించి నిధులు మంజూరు చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో భారత సమాజ్ పార్టీ నాయకులు నూతన బిఎస్పీ బహు కళాకారుల సంఘం నాయకులు రైతు కూలి మహిళా సంఘం నాయకులు నాటక రంగస్థల కళాకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు పల్నాడు జిల్లా నూతన బీఎస్పీ పార్టీ నాయకురాలు రామావత్ మాంగో బాయ్ డప్పు కళాకారుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఖమ్మం పాటి దానం ఆఫీస్ సెక్రటరీ బహు కళాకారుల సంఘం నాయకుడు బూడిద లక్ష్మయ్య జానపద కళాకారుని మాచర్ల నియోజకవర్గం అధ్యక్షురాలు కేతావత్ దేవి భాయ్ పెనిమెల్ల వరలక్ష్మి నూతన బీఎస్పీ పార్టీ నాయకురాలు మాచర్ల మండలం అధ్యక్షురాలు మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి కడియం సత్తమ్మ బీఎస్పీ పార్టీ నాయకురాలు మాచర్ల నియోజకవర్గ నాయకుడు తాటిపర్తి నాగిరెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్నాడు జిల్లా ట్రెజరర్ డప్పు కళాకారుడు ఆలేటి రత్నం మాచర్ల మండల అధ్యక్షులు డప్పు కళాకారుడు ఆలేటి ఏసోబు ఊరే యేసయ్య డప్పు కళాకారుడు మాచర్ల పట్టణ టౌన్ అధ్యక్షురాలు దేగల శాంతి నూతన బిఎస్పి మహిళా సంఘం దేవినేని శైలజ నూతన బీఎస్పీ మహిళా సంఘం

## శాస్త్రీయ జ్ఞానంతో విద్యార్థులు కు మంచి భవిష్యత్తు..




పల్నాడు జిల్లా, అమరావతి మండలం ప్రజాపాలన ప్రతినిధి: – సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో భాగంగా మండల కేంద్రమైన అమరావతి శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్లో శుక్రవారం మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి.మాధురి,యం.ఆర్వో యం.విజశ్రీలు ఎగ్జిబిషన్ను ప్రారంభించారు.విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి వివిధ రకాల ప్రాజెక్టులు, బోర్డులు,చార్టులు ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన నమూనాలు అతిధులు, విద్యార్థులు,చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.సంవత్సర సమయంలో వారు తయారు చేసిన వివిధ రకాల నమూనాలు ప్రదర్శించడానికి అవకాశం లభించడం పట్ల విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుంది.తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతిని తెలుసుకునే సదవకాశం ప్రత్యక్షంగా కలుగుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. .విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు వలన సహచర విద్యార్థులతోపాలు పంచుకోవడం వల్ల ఆ భావనలపై మరింత అనుభవం,అవగాహన పెరుగుతుంది.పలు రకాల నమూనాలను ఎగ్జిబిషన్ ప్రదర్శనలో తిలకించి విద్యార్థులు భవిష్యత్తులో తాము కూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన ప్రేరేపితమవుతుందని యం.పి.డిఒ పి మాధురి అన్నారు.ఎగ్జిబిషన్ కంటెంట్లో భాగంగా పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాలు విజ్ఞానశాస్త్ర ప్రదర్శన ముందు ఆకర్షణీయంగా నిలిచాయి.మండల పరిధి 32 పాఠశాలలో ఎగ్జిబిషన్లు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఎగ్జిబిషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో బహుమతులు అందజేయబడతాయని మేడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వజినేపల్లి శేఖర్ బాబు, కార్యదర్శి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు,యం.విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 124 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి ప ట్టణంలోని గత 24 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరా మ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో పేదలకు ఆ హారాన్ని అందించే గొప్ప ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకుల సహాయ స హకారాలతో కొనసాగిస్తూ వస్తున్నారు.అదే క్రమంలో శుక్రవారం కూడా అన్నా క్యాంటీన్ ని కొనసాగించారు. శుక్రవారంటీడీపి జాతీయ కోశాధికార నియోజకవర్గం టీడిపి ఇంఛార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య విత ర ణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినా రుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చినబాబు,ప ద్మ నాభుని కుటుంబరావు మైనేని రాధ కృష్ణ,కేళి నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో ప్రారంభించారుఈ కార్యక్రమం లో నాగ శ్రీను, బాలాజీ సింగ్, షేక్ అస్లం, నాదెళ్ల జనా ర్ధనరావు, డోగుపర్తి నాగభూషణం, మల్లెబోయిన జ్వా లా, బట్టు వెంకయ్య,కొర్రకుటి సైదులు, గాంగవరపు కృష్ణ, మహంకాళీ సుధాకర్, షేక్ నాగుల్ మీరా, బాల, శేఖర్, సైదా తదితరులు పాల్గొన్నారు

## పార్టీలు కులమతాలు కతీతంగా అందరికీ సంక్షేమ ప థకాలు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని 4 వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను శాస నస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అడి గి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రి యలా సాగుతున్నాయని ,గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు , కుల మత వర్గ రాజకీయ భేదాలు చూడకుండా అర్హతే ప్రామాణి కంగా పథకాలను అందిస్తున్నారని గుర్తు చేశారు , ప్ర జల సమస్యలు –అవసరాలు గుర్తెరిగి పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి అని కొనియాడారు , మంచి చేస్తున్న ప్ర భుత్వానికి –ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జ యరాం, ఏఈ ఫణి శ్రీనివాస్ , కౌన్సిలర్ మారం అమర య్య ,చల్లా బ్రహ్మం ,మహమ్మద్ మస్తాన్ , మందవ పి చ్చయ్య , దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, దాసు, జాఫర్ ,న ల్లమల్లి మురళి ,పరిసే మల్లి ,బందారు వెంకటరావు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ వనబోజన మహోత్సవము



తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు,కొవ్వూరు పట్టణ, గ్రామీణ మరియూ చాగల్లు,పోలవరం ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలసి పోలవరం పట్టిసీమ మధ్య ఆహ్లాదకరమైన గోదావరి పరివాహక ప్రాంతంలో వనబోజన మహోత్సవము ఏర్పాటు చేశారు ,ఫోటోగ్రాఫర్స్ ఉత్సహాహంగా ఆటపాటలతో అలరించారు ఆటలపోటీల్లో గెలిచినవారికి బహుమతులు అందజేశారు, ఈకార్యక్రమంలో రాజమహేంద్రవరం నకు చెందిన శివరామ కలర్ ల్యాబ్ వారు,జైన్ స్టూడియో వారు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు, జిల్లా కార్యదర్శి గెల్లా రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ కుటుంబాలకు మేము అండగా ఉంటాము అని కుటుంబ భరోసా పథకం ప్రారంభించారు,మన యూనియన్ సభ్యులు అందరూ ఒకటిగా కలసి మెలసి ఉండాలి అని సూచించారు.

## మహోన్నత కార్యక్రమం చాపకుడు

**కారంపూడి విరచార ఉత్సవాలలో**

**నరసరావుపేట ఎంపి లావు. శ్రీకృష్ణదేవరాయలు**



కారంపూడి...నవంబర్25...ప్రజాపాలన... ప్రతినిధి...పల్నాటి చరిత్ర ఎంతో ఘనమైనదని అలనాడు బ్రహ్మనాయుడు స్థాపించిన చాపకుడు కార్యక్రమం ఇప్పటికి కొనసాగించటం మహోన్నత విషయమని పల్నాడు జిల్లా పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం పల్నాటి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన చాపకుడు కార్యక్రమంలో అయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ పౌరుషలా పురిటిగడ్డ పల్నాటి సీమ కారంపూడిలో ప్రతి యేటా కార్తీక అమావాస్య రోజున ఉత్సవాలు ప్రారంభం అవుతాయని పల్నాటి పీఠం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయని తన పార్లమెంట్ పరిధిలో ఈ ఉత్సవాలు జరగటం ఆనందదయకమని అయన అన్నారు. ప్రపంచంలో వీరులను స్మరించుకుంటూ జరిగే ఉత్సవాలు రోమ్ దేశంలో ఆ తరువాత భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ లో గల పల్నాడు జిల్లా కారంపూడిలో ఈ ఉత్సవాలు జరుగుతాయని అయన అన్నారు. పల్నాటి చరిత్ర మహాభారతాన్ని తలపిస్తుందని దాయదుల పోరులో భాగంగానే ఈ యుద్ధం జరిగిందని అయన అన్నారు. అనంతరం చాపకుడు కార్యక్రమంలో ఎంపి పాల్గొన్నారు. సంప్రదాయబద్దంగా నేల పై కూర్చొని చాపకుడును బుజించారు. కారంపూడి చేరుకున్న ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలును ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి ఘనంగా సత్కరించి ఆహ్వానించారు అనంతరం పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యావారు, పీఠం నిర్వాహకులు బొగ్గవరావు. విజయ్ కుమార్ లు ఎంపీని స్వాగతం పలుకుతూ వీర్ల దేవాలయానికి తీసుకోనివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కన్నమదాసు ఖడ్గన్ని చేతబునారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 26, నవంబరు 2022

# సీమ ద్రోహి ఎవరు?

జగన్ రెడ్డి, ఆయన తండ్రి కలిసి దాదాపు పదేళ్లు పాలించారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని ఎందుకు అమలు చేయలేదు? అధికారానికి రావడానికి రాయలసీమ వెనకబాటుతనంపై కపట ప్రేమ వలకబోస్తారు. అధికారంలోకి వచ్చాక రాయలసీమ గనులు, భూములు, ఎర్రచందనం కొల్లగొడతారు. సామాజిక న్యాయం మంటకలుపుతారు. కడప జిల్లాలో బీసీకి గాని, బలిజకు గాని ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వరు. ప్రశ్నించిన వారిని శవాలుగా మారుస్తారు. ఆస్తులు విధ్వంసం చేస్తారు. అధికారం పోయే స్థితి వచ్చినప్పుడు తమ ఏజెంట్లకు మేధావుల ముసుగు తొడిగి ప్రజల్ని మోసగించే ప్రయత్నం చేస్తారు. ప్రాంతీయ, కుల చిచ్చు కుట్రలు చేస్తున్నారు. ఈ జగన్నాటకంలో జగన్ రెడ్డి కుటుంబం, ఆయన ముఠా కుబేరులయ్యారు.జగన్ రెడ్డి ముఠా ఉచ్చులో పడి మరోసారి మోసపోవడానికి రాయలసీమ పౌరులు సిద్ధంగా లేరు. శ్రీబాగ్ ఒప్పందంపై జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అమరావతి రాజధానికి ఆనాడు అసెంబ్లీలో ఎందుకు ఆమోదం తెలిపారు? ఇప్పుడు విశాఖకు తరలించే ప్రయత్నం ఎందుకు చేస్తున్నాడు? విశాఖలో తన ముఠా భూ కబ్జాల కోసం కాదా? రాయలసీమ మీద ప్రేమ ఉంటే కృష్ణ ట్రిబ్యునల్ కార్యాలయాన్ని కర్నూలులో ఎందుకు పెట్టలేదు? హైకోర్టు బెంచ్ కర్నూలులో పెట్టేందుకు ల్కెన్ క్లియర్ గా ఉంది. గడచిన మూడున్నర ఏళ్లలో కనీస ప్రయత్నం చేసి ఉంటే ఇప్పటికే హైకోర్టు బెంచ్ కర్నూలుకు వచ్చి ఉండేది. ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికి ఎలాఎక్కుతుంది? అన్ని క్లియర్‌గా ఉన్నా బెంచ్ తేలేని జగన్ రెడ్డి తన చేతిలో లేని హైకోర్టును ఎలా తేగలడు? హైకోర్టు కావాలని ఇప్పటిదాక కేంద్రానికి ఒక్క లేఖ కూడా రాయలేదు. హైకోర్టు పేరుతో ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని కుట్రే గాని, రాయలసీమపై ప్రేమ లేదు. ఆయనను అధికార యావ, ధనపిశాచం ఆవహించాయి తప్ప దేని మీద ప్రేమ లేదు. రాయలసీమకు ల్కెఫ్ ల్కెన్ కృష్ణ జలాలు. తన కేసుల మాఫీ కోసం కృష్ణ, గోదావరి జలాలను కేంద్రానికి ధారాదత్తం చేసి రాయలసీమకు తీరని ద్రోహం చేశారు జగన్ రెడ్డి.కృష్ణా జలాల్లోని మిగులు జలాలపై హక్కు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు ఆయన తండ్రి లేఖ రాసి ఇచ్చారు. కృష్ణ జలాల్లో ఏపీకి బచావత్ కమిషన్ కల్పించిన ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి, పొరుగు రాష్ట్రాలకు ధారాదత్తం చేసిన జగన్ రెడ్డి నిజమైన రాయలసీమ ద్రోహి కాదా? చంద్రన్న ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులపై రూ.10,747 కోట్లు ఖర్చు చేయగా.. జగన్ రెడ్డి ఖర్చు చేసింది 2,737 కోట్లు మాత్రమే. గండికోట నిర్వాసితులకు పునరావాసం, పరిహారం ఇవ్వకుండా ప్రాజెక్టును నింపి గ్రామాలను ముంచేసి బలవంతంగా ఖాళీ చేయించారు. డ్రిప్ ఇరిగేషన్ కు 90శాతం సబ్సిడీ ఇచ్చి రాయలసీమలో చంద్రన్న ప్రభుత్వం రైతుల్ని ఆదుకోగా.. దాన్ని జగన్ రెడ్డి రద్దు చేసి రైతులకు ద్రోహం చేశారు. వ్యవసాయ బోర్లు అధికంగా ఉన్న రాయలసీమలో మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించబోతున్నాడు. చంద్రబాబు రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తే.. దాన్ని జగన్ రెడ్డి దెబ్బతీశాడు. ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి 41 మంది ప్రాణాలు తీశారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమకు రావాల్సిన ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంటు సాధించలేదు. చంద్రబాబు ప్రభుత్వం సీమ విశ్వవిద్యాలయాల్లో వీసీలుగా ఎస్సీ, బలిజ, ముస్లిం, బీసీలను నియమించగా, జగన్ రెడ్డి అన్నింటికీ తన సామాజిక వర్గాన్ని నియమించుకున్నారు. చంద్రన్న ప్రభుత్వం కియా పరిశ్రమను స్థాపించి వేలాదిమందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించింది. రైతుల భూముల విలువ పెంచింది. జగన్ రెడ్డి పార్టీకి చెందిన ఎంపీ కియా పరిశ్రమపై దాడి చేసి 13 కియా అనుబంధ పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. టిడిపి ప్రభుత్వం కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో సోలార్ విండ్ పవర్ ప్రాజెక్టులు స్థాపించి 13వేల మందికి ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తే, జగన్ రెడ్డి ముఠా మైలవరం సోలార్ ప్లాంట్‌పై దాడి చేసి ధ్వంసం చేశారు. ఆర్‌టిపిపిని చాలా కాలం పాటు మూసివేసి కమిషన్ల కోసం బయట కరెంటు అధిక ధరలకు కొన్నారు.వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న అమర్ రాజా, జువారి సిమెంట్ పరిశ్రమల మూసివేతకు కుట్రలు పన్నారు. రేణిగుంట నుండి రిలయన్స్ ఎలక్ట్రానిక్ క్లస్టర్ వెనక్కి వెళ్ళిపోయింది. చంద్రబాబు ప్రభుత్వం కేంద్ర విద్యా సంస్థల్ని తిరుపతిలో ఐఐటి, ఐషర్, శ్రీ సిటీలో ట్రిపుల్ ఐటి, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, కర్నూలులో ఐఐఐటి, ఉర్దూ యూనివర్సిటీ స్థాపించారు. కర్నూలు జిల్లాలో రూ.6 వేల కోట్ల పెట్టుబడితో అతిపెద్ద సోలార్ పార్క్ స్థాపిం చడం జరిగింది. ఓర్వకల్లులో విమానాశ్రయం ఏర్పాటు. 10 వేల ఎకరాల్లో పారిశ్రామికవాడ, జ్కెన్ ఇరిగేషన్ సిస్టమ్, ఆహార శుద్ధి పరిశ్రమ, నందికొట్కూరులో రూ.650కోట్లతో మెగా సీడ్ పార్క్... ఇలా ఎన్నో పెట్టుబడులు పెట్టించడం జరిగింది. తిరుపతిలో టాటా క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్, అరవింద్ ఐ ఇన్‌స్టిట్యూట్ స్థాపించడమైంది. జగన్ రెడ్డి సాధించిన కేంద్ర సంస్థలు ఏమీ లేవు. తిరుమల తిరుపతి చుట్టూ ఉన్న అడవులలోని ఎర్రచందనాన్ని నరికి వేల కోట్లు వైకాపా రెడ్ శాండిల్ మాఫియా సొమ్ము చేసుకుంటున్నది. రాయలసీమలోని గనులన్నింటిని కొల్లగొడుతున్నారు. ఓబులాపురం ఐరన్ ఓర్‌ను గాలి జనార్దన్ రెడ్డికి కట్టబెడుతున్నారు.లేపాక్షి నాలెడ్జ్ హబ్‌లో 15వేల కోట్ల విలువైన రైతుల భూముల్ని మేనమామకు దోచిపెట్టే కుట్రకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. విలువైన ప్రైవేట్, ప్రభుత్వ భూములన్నింటిని కబ్జా చేస్తున్నారు. హత్యా రాజకీయాలను తిరిగి రాయలసీమలో పెంచి పోషిస్తున్నారు. వెనకబడ్డ ప్రాంతాలకు వరప్రసాదమైన హంద్రీనీవాకు 2019 నుంచి 2021 ఆగస్టు వరకు జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.504 కోట్లు మాత్రమే. చంద్రబాబు ఐదేళ్లలోనే హంద్రీనీవాకు 4,182 కోట్లు ఖర్చు చేశారు (ఆర్‌టిఐ నెంబర్ 2005/ 2021/190). గాలేరునగరికి జగన్ రెడ్డి రూ.795 కోట్లు ఖర్చు చేయగా, చంద్రబాబు రూ 2,323 కోట్లు ఖర్చు చేశారు. ఇతర రాయలసీమ ప్రాజెక్టులకు కూడా జగన్ రెడ్డి అరకొరగా ఇచ్చాడు. ముచ్చుమర్రి, ఆర్డీఎస్, గుండ్రేవుల, వేదవతి, హంద్రీనీవా కాలువ సామర్థ్యం 10 వేల క్యూసెక్కులకు పెంచి పనులు చేయడానికి తగు నిధులు కేటాయించలేదు. రాయలసీమకు చట్టబద్ధమైన నీటి కేటాయింపులు 144 టీఎంసీలలో 60 శాతం మాత్రమే రిజర్వాయర్లలో నింపగలిగే స్థితి ఉంది. రిజర్వాయర్ల ముంపు రైతులకు పరిహారం ఇవ్వనందున సామర్థ్యం మేరకు రిజర్వాయర్లలో నీరు నిల్వ చేయలేకపోతున్నాము.ముచ్చుమర్రి నుండి హంద్రీనీవాకు 12 పంపుల ద్వారా 3850 క్యూసెక్కుల డ్రా చేసుకునే విధంగా చంద్రబాబు ప్రభుత్వం పంప్ హౌస్ నిర్మించింది. అలాగే మరో నాలుగు పంపుల ద్వారా 1000 క్యూసెక్కులు కేసీ కెనాల్, ఎస్ఆర్బీసి అవసరాల కోసం డ్రా చేసుకునే సదుపాయం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 8, 2017న చంద్రబాబు ముచ్చుమర్రికి ప్రారంభోత్సవం చేశారు. హంద్రీనీవా కోసం ముచ్చుమర్రిలో 12 పంపుల పనులను జగన్ రెడ్డి ప్రభుత్వం మూడున్నర ఏళ్లయినా పూర్తి చేయలేదు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ..దాని ఆవశ్యకత

ఎందుకు ఈ మధ్య అందరి నోళ్ళల్లో, ముఖ్యంగా ఆధిపత్య రాజకీయ పార్టీ నాయకుల నోళ్ళలో నానుతుందీ పదం? ఏమిటి దీనికి కారణ? మన రాజ్యాంగానికి కాలం చెల్లిందా? ఐతే ఏమిటి పరిష్కారం?ఉపాధ్యాయుడికి సరైన చదువు, శిక్షణ లేనినాడు, పాఠాలు చెప్పడం చేతకాదు! చదువు అందరూ చదువుతారు కాని ఆ చదువుల సారాంశాన్ని బాల్య దశనుండి బాలలకు అందించడం ఒక నిబద్ధతగల ఉపాధ్యాయునికే సాధ్యం! ఆ రెండూలేని చేతకాని టీచర్ సిలబస్ మార్చేయాలని చేసేదే, మొట్టమొదటి పసలేని వాదం! దీన్నే మరోలా, "ఆడలేక మద్దెల ఓడు" అంటారు కూడా!అలాంటి వాదనలు మన రాజ్యాంగం గురించి నేడు అక్కడక్కడా వినబడుతున్నాయి! స్వాతంత్ర్యానంతరం మనం ఈ దేశాన్ని ఎలా పాలించుకోవాలి అనే విషయమై, రాజ్యాంగ పరిషత్తులో డా.సచ్చిదానంద సిన్హా తరువాత అధ్యక్షుడైన డా. బాబూరాజేంద్ర ప్రసాద్ సారధ్యంలో 229 మంది ప్రొవిన్షియల్ సభ్యులు మరియు 70 మంది రాజ్యాల రాజ ప్రతినిధులు వెరసి 299 సభ్యులు, 9 డిశంబరు,1946 నుండి 26 నవంబరు,1949 వరకు, 11 దఫాలుగా 165 రోజులు సమావేశాలు నిర్వహించి, సుదీర్ఘ చర్చలు, వాదోపవాదాలు జరిపారు. 14 ఆగస్టు,1947 తేదీ అర్ధరాత్రి జరిగిన మొదటి "విధాన సభ" సమావేశం నాటికి మనచేతిలో మనం ఎలా పరిపాలన చేసుకోవాలనే దానిపై ఆమోదించుకున్న ఏ అధికారిక పత్రము లేదు. దానిపై తర్జనభర్జనల అనంతరం, దానికి డా. బి.ఆర్. అంబేద్కర్ ని సమర్థుడుగా ఎంచి, అతని సారథ్యంలో రాజ్యాంగ ముసాయిదా కమిటీని వేసారు. అలా ఏర్పడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీలో అంబేద్కర్ తప్ప మిగిలిన సభ్యుల క్రియాశీలత అంతంత మాత్రమే! భారమంతో ఆయనమీదే పడింది. ఆయన అనేక దేశాల రాజ్యాంగాలను రాత్రనక పగలనక పరిశీలించి, నాటి మనదేశ అవసరాలకు అవసరమైన అన్ని అంశాలను ఏరికోరి పొందుపరచి ముసాయిదాను రూపొందించడాలు. అలా రూపొందించిన ముసాయిదాలో కూడా, సుదీర్ఘ చర్చల్లో జరిగిన వాదోపవాదాల అనంతరం, సభ్యులు నాటి ఆధిపత్య భావజాలాలకు ఊతమిచ్చే 7635 అభ్యంతరాలను సవరణల రూపంలో ప్రతిపాదించారు! వాటన్నిటికీ అంబేద్కర్ తన అపారమైన మేధస్సు, అనుభవాలను జోడించి, తనదైన శైలిలో ఓపిగ్గా వివరణాత్మక సమాధానాలిచ్చి వీగిపోయేటట్టు చేయగలిగారు. తప్పని పరిస్థితులలో, కొందరి మొండిపట్టు వల్ల కేవలం 2473 సవరణలను మాత్రమే అంగీకరింపజేసారు. అలా ఆయన అభిప్రాయానికి భిన్నంగా రాజ్యాంగంలో చోటు దక్కించుకున్న వాటిలో అధిక శాతమే నేడు కొన్ని వివాదాలకు కారమౌతున్నాయి కూడా. అందులో ఆయనకు ఇష్టంలేనిది, జొప్ప నిరాకరించినది, కాశ్మీరు నేపధ్యంగల నెహ్రూ స్వయంగా కల్పించుకొని గోపాలకృష్ణ అయ్యంగారి ద్వారా జొప్పించబడినది, మొన్నటివరకు కాశ్మీరుకి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 370వ అధికరణ కూడా ఒకటి. అదీ ఆయన దూరదృష్టికి తార్కాణం! అలా నిశిత పరిశీలనానంతరం, పగడ్బందీగా సర్వమానవ శ్రేయస్సుకొరకు రూపొందించుకున్న మన "భారత రాజ్యాంగము" నవంబరు 26, 1949 నాడు అంటే ఇవాళ్టి రోజున మనకు మనం స్వీకరించుకొన్నాం. దానిపై తదుపరి 24 జనవరి, 1950 నాటి పరిషత్తు చివరిదైన 12 వసమావేశంలో అందుబాటులో ఉన్న 284 మంది సభ్యులు సంతకం చేసారు. సంతకాలు చేస్తున్న ఆ శుభ సమయంలో నగరంలో పడుతున్న వాన చిరు జల్లులను, శుభసూచకంగా ఎంచి మురిసిపోయిందీ దేశ ప్రజ!పిదప, జనవరి 26, 1950 నాటినుండి ఈ దేశం సర్వసత్తాకగణతంత్రమైందన్న విషయం ప్రపంచానికి చాటబడింది. నాటి రాజ్యాంగ పరిషత్తు రద్దై మన పార్లమెంటుగా రూపాంతరం చెందింది. 1952 జనరల్ ఎలక్షన్ల తరువాత మనకు పూర్తి పార్లమెంటు ఏర్పడింది.అలా రూపొందించబడిన భారత రాజ్యాంగమంటే ప్రపంచ దేశాలు జేజేలు పలికిన సర్వోత్కృష్టమైన పవిత్ర గ్రంథం ! మరి ఎందుకు ఇంతటి ఉత్కృష్టము, బహుముఖ ప్రయోజనకారియై, ప్రపంచంలోని లిఖిత, అలిఖిత ప్రజాస్వామ్య రాజ్యాంగాలకు తలమానికముగా వెలుగొందుతూ, ఈ దేశ ప్రజలకు ఒక విశిష్ట స్థానాన్ని గౌరవాన్ని కల్పించిన మన " భారతదేశ రాజ్యాంగం" పై ఎందుకీనీలినీడల దోబూచులాటలు అనేది ప్రతి ప్రగతిశీల భారతీయుని మదిలో మెదిలే మిలియన్ డాలర్ల ప్రశ్న. అలా ఉత్పన్నానికి వీలున్న ప్రశ్నలను సభ్య సమాజం ముందుంచితే చర్చకు వీలౌతుంది.ప్రజల స్వేచ్ఛకు ఊపిరియైన స్వయంపాలనలో గల రాష్ట్రాలను, దేశ సమగ్రతకు కేంద్రంతో జోడించిన ఫెడరల్ వ్యవస్థకు జీవం పోసిన రాజ్యాంగాన్ని మార్చి, ఏకఛత్రాధిపత్యం గల రాచరిక రాజ్యం స్థాపనకు మార్పులు కావాలా? భారత రాజ్యాంగం, ఈదేశప్రతీపౌరునికి న్యాయ, సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులతో సమానత్వాన్ని, రక్షణను కల్పించినందుకా? వాటిని తీసివేసి ఫ్యూడల్ ఫాసిజం వైపు నడపడానికి మార్పులు కావాలా?నాటికి చెల్లాచెదురుగా రాజసం కురిపిస్తూ ప్రజలను పీడిస్తున్న చిన్న చితక రాచరిక వ్యవస్థల రాజ్యాలను అఖండ భారతావనిలో భాగం చేయగలిగిన సత్తాఉన్నదీ రాజ్యాంగం అనా? దీన్ని మార్చి మరలా రాజ్యాల ఏర్పాటుచేసి తిరిగి పీడిత రాచరిక వ్యవస్థల ఏర్పాటు చేయడానికా మార్పు?ఎప్పటినుండో వస్తున్న భిన్న మతాలు, ఆచార వ్యవహారాలు,నమ్మకాలు కలిగి ఏకత్వంలో భిన్నత్వాన్ని విశిష్టంగా కలిగి అందరికీ రక్షణ కల్పిస్తున్న వ్యవస్థను తృణీకరించడానికి మార్పు కావాలా?అలాగే ఈ దేశ అల్పసంఖ్యాక వర్గాలు, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డుకులాలు, తెగలకు ప్రత్యేక రక్షణలను కల్పిస్తున్న రాజ్యాంగాన్ని మార్చి, ఆయా తరగతులను తిరిగి బానిసలుగా తయారు చేయడానికా మార్పు?ఈ దేశ గాలి, నీరు, భూముల పైనేకాక ప్రాదేశిక సముద్ర జలాలపై సైతం ప్రతి పౌరునికి హక్కులను కల్పిస్తున్న రాజ్యాంగాన్ని మార్చి ఆ వనరులపై కొందరికే హక్కులు దారాదత్తం చేయడానికా?ఇంకా ఏమైనా నిబిడీకృత నికృష్ట ప్రయోజనాలను ఆశించి ఎవరు ఈ పుకార్లు లేవదీస్తున్నారో తెలుసుకొని అప్రమత్తంగా ఉండవలసిన ఆవస్యకత అందరిపైనా ఉందనేది ఎవరూ మరువకూడదు.రాజ్యాంగ మౌలిక స్వరూపం మారకుండానే, మారే కాలానికి అనుగుణంగా, ఈ దేశ పౌరులకు అవసరమైన మరింత స్వేచ్ఛ సౌభ్రాతృత్వాల కనుగుణంగా సవరణలకు వీలు కల్పించడం ఈ దేశ రాజ్యాంగంలోని గొప్ప సద్గుణం. దాని ఆధారంగానే నేటి వరకు 105 కి పైగా సవరణలను చేసుకున్నాం. అలా సవరణలకు అతీతమైన మౌలిక మార్పులు ఏవీకూడా అవసరంలేనివనే చెప్పాలి.మచ్చుకు ఉదహరించిన ఇన్ని సద్గుణాలతో విరాజిల్లుతూ, ప్రపంచ దేశాలలో గౌరవ ప్రతిష్టలతో ఓ ప్రక్క కీర్తించబడుతూ మరో ప్రక్క ప్రపంచ శాంతి సౌభాగ్యాలకు పాటుపడే సమైక్యతను శక్తిని ఈ దేశ ప్రజలకు ప్రసాదిస్తున్న మహోన్నత భారత రాజ్యాంగం యొక్క స్వరూపం మార్చ వీలుకాదని, భారత సర్వోన్నత న్యాయస్థానం లోగడ ఇచ్చిన తీర్పు ఈ సందర్భంగా ప్రతిఒక్కరి మదిలో మెదిలే భరోసా. అలాగే అంతటి గొప్ప రాజ్యాంగ సృష్టికర్తయైన అంబేద్కరుని, ఓ ప్రక్క ప్రపంచ దేశాలు వేనోళ్ళ పొగుడుతుంటే, మరోప్రక్క దాన్ని కాదని కూడా మార్చాలని వచ్చే ఆలోచనే ఒక తిరోగమన చర్యగా అభివర్ణించక తప్పదు! అదే జరిగితే ఈ దేశ మెజారిటీ ప్రజలను మరో అస్తిత్వ పోరాటానికి సన్నద్ధం చేయకనే చేసినట్టు!



పొలమూరి ప్రసాదరావు,
సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణులు.
9440147978

# దర్యాప్తు సంస్థలా..? బిజెపి వదిలిన బాణాలా..?




దేశంలో బిజెపి ఏలుబడిలో అప్రజాస్వామిక, అనైతిక రాజకీయం నడుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అధికార సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నది. బిజెపి ఇలాంటి ప్రతీకార రాజకీయాలను ఇప్పటికే దేశవ్యాప్తం చేసింది. ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టడానికి... తమ పార్టీ లోకి వలసలను ప్రోత్సహించడానికి...విననివారిని జైలు పాల్జేయడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ...ఇ.డి, ఐ.టి, ఎన్ఐఏ, సిబిఐలను వినియోగించుకుంటున్నదని అందరికీ తెలిసిన విషయమే. 2014 తర్వాత ఈ సంస్థల కార్యకలాపాలను పరిశీలిస్తే మనకు ఈ విషయం ఇట్టే అర్థమైపోతుంది. బిజెపి అధికారంలోకి వచ్చాక సిబిఐ 115కి పైగా ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 120 మందికి పైగా రాజకీయ నేతలపై కేసులు పెట్టి దర్యాప్తు చేస్తుండగా, ఇందులో 115 మంది ప్రతిపక్షనేతలే. ఈ సంస్థలు ప్రతిపక్షాలకు చెందిన నాయకులను టార్గెట్ చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, 'ఆప్' కీలక నాయకులు సత్యేంద్ర జైన్, మనీష్ సిసోడియా, జార?ండ్ సి.ఎం హేమంత్ సొరేన్, శివసేన కీలక నేత సంజరు రౌత్, ఎన్‌సిపి నేత నవాబ్ మాలిక్, రాజస్థాన్ సి.ఎం అశోక్ గెహ్లాట్, సోదరుడు అగ్రసేన్ గెహ్లాట్ వంటి నేతలను టార్గెట్ చేసి ముప్పుతిప్పలు పెట్టింది. కర్నాటకలోనూ కాంగ్రెస్ జేడీయూ కీలక నేతల ఇళ్లపై ఐ.టి దాడులు నిర్వహించింది. మరోవైపు బిజెపి విధానాలను తీవ్రంగా విమర్శించే దాదాపు 20 మంది మేధావులు, ప్రొఫెసర్లు, పౌర హక్కుల నేతలను ఎన్ఐఏ అరెస్టు చేసి జైళ్లలో పెట్టింది. ఇంకా నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన రైతు సంఘాల నేతలకు ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయంటూ ఎన్ఐఏ టార్గెట్ చేసింది. అయితే వేధించడమే తప్ప ఇ.డి నమోదు చేస్తున్న కేసుల్లో కన్విక్షన్ రేటు (ముద్దాయిలకు శిక్ష పడటం) మూడు శాతం కన్నా తక్కువగా ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. అయితే బిజెపి ఇలా ప్రతీకార రాజకీయాలను పాల్పడుతున్నందున ఛత్తీస్‌గఢ్, జార?ండ్, కేరళ, మిజోరం, పంజాబ్, రాజస్థాన్, బెంగాల్, మేఘాలయ, తెలంగాణ రాష్ట్రాలు సిబిఐకి యథేచ్ఛగా ప్రవేశించే సాధారణ అనుమతిని రద్దుచేశాయి.

మీడియా పైనా....

మీడియాను తన గుప్పిట ఉంచుకోవడానికి బిజెపి మీడియా సంస్థలపై కూడా సిబిఐ, ఇ.డి, ఐటీ లతోపాటు స్థానిక పోలీసులను దాడులకు ఉసిగొల్పుతున్నది. గతంలో ఎన్‌డి టీవీని టార్గెట్ చేసి, ఆ సంస్థ యజమానులు ప్రణరు రారు, రాధికా రారుపై కేసులు నమోదు చేసింది. బిజెపి కి నచ్చని కథనాలు రాసినందుకు "ద వైర్" న్యూస్ వెబ్‌సైట్ ఎడిటర్లు కె.వేణు, జాహ్నవి సేన్, వ్యవస్థాపకుడైన సిద్ధార్థ వరదరాజన్ ఇళ్లలో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సోదాలు నిర్వహించారు. డిజిటల్ మీడియాను సైతం తన నియంత్రణలో ఉంచేందుకు బిల్లులను తీసుకొస్తున్నది. అంతర్జాతీయంగా పత్రికా స్వేచ్ఛ సూచీని పరిశీలిస్తే 180 దేశాలకు గాను భారత ర్యాంకు 150. అదే 2021లో ఇది 142గా ఉంది. 2016లో 133గా ఉంది.

బిజెపి లోకి వెళ్లగానే పునీతులు!

ప్రతిపక్షాలకు చెందిన నాయకులు బిజెపి లోకి వెళ్లగానే పునీతులుగా మారిపోతున్నారు. పార్టీ మారాక ఆ నాయకులపై ఇ.డి, సిబిఐ, ఐటి వంటి సంస్థలు ఎలాంటి దాడులు చేయడం లేదు. ఇందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ, టీఎంసీ సీనియర్లు సువేందు అధికారి వంటి నేతలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. టిడిపి లో ఉన్నప్పుడు సుజనా చౌదరి, సీఎం రమేశ్ అనేక కేసులు ఎదుర్కొన్నారు. వారు బిజెపి లో చేరగానే కేసులన్నీ మాయమయ్యాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు జ్యోతిరాదిత్య సింధియాపై భూ ఆక్రమణ కేసులున్నాయి. 2020 మార్చిలో ఆయన బిజెపి లో చేరగానే ఆ కేసే మూతపడింది. కేంద్రాన్ని ప్రశ్నించేవారిని వేధించడం, తమ పార్టీలో చేరగానే కేసులను పక్కకు పెట్టడం ఆనవాయితీగా మారింది.

ఇప్పుడు టిఆర్ఎస్ మంత్రులు, కీలక నేతలను టార్గెట్ చేస్తూ ఇ.డి, ఐటీ ని ప్రయోగిస్తున్నది. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్నది. ఎంపీ నామా నాగేశ్వరరావు ఆస్తులను అటాచ్ చేశారు. లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత పేరును తీసుకొచ్చారు. లిక్కర్ స్కామ్ పేరుతో సిబిఐ కూడా ఎంట్రీ ఇవ్వాలనుకున్నా... దానికి అనుమతి నిరాకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపి కుట్రలపై సిట్ ఏర్పాటు చేసి సంబంధిత బిజెపి నాయకులు, సన్నిహితులకు నోటీసులు జారీ చేస్తున్నది.ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయితే కెసిఆర్ చూపిస్తున్నటువంటి ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలు చూపించలేకపోతున్నారు. అదే సమయంలో కేంద్ర సంస్థలన్నీ ఆ పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ ముందుకెళున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ బిజెపి జేబు సంస్థలుగా మారిపోవడం విషాదం. కాగా ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా మారింది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కుంటుపడిన అభివృద్ధి



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాదయాత్ర గోకవరం మండలంలో ఏడవ రోజు అశేష జన స్పందనతో కృష్ణుని పాలెం నుండి కొత్తూరు, వెంకటాపురం, రామ్మూర్తిపేట, రామన్నపాలెం, రామానుజ పేట, చిన్నూరు, పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు సాగింది. జ్యోతుల నవీన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచివేత, మద్యపానం మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేయడం, కుంటుపడిన అభివృద్ధి, పట్టణాలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య, ముఖ్యమంత్రి దగ్గర నుండి ఎమ్మెల్యే సామాన్య కార్యవర్గ వరకు అవినీతి చేయడం, మహిళలకు భద్రత లేకుండా పోవడం, విద్యుత్ సమస్యలు, దరిద్రమైన రోడ్లు, నిధుల దుర్వినియోగం, గిట్టుబాటు ధర లేక రైతులు వెలవెల, మూడు రాజధాని అంటూ తుగ్లక్ చర్యలు, నిలకలు లేని పరిపాలనతో ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాబోయే రోజులు తెలుగు దేశాని దేఅని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ రౌతు రామకృష్ణ, హలోనేనీ కన్నబాబు, ఉంగరాల రాము నారా ప్రసాద్ సత్యం పెద్దబ్బులు బాదంపూడి ప్రకాష్ పప్పు రాఘవులు గుండా శివప్రసాద్, మండిగ బాలాజీ, మండిగ గంగాధర్, మండిగ చిన బాలాజీ ,కొంగరపు రాజు, హలోనిన్ కిషోర్,పోసి బాబు, విజయలక్ష్మి, వేగులమ్మ, రాపాక దుర్గ, మండిగ శ్రీనివాస్, రాజారెడ్డి, సిద్ధ చంటి, గొట్టాల రాజేష్, అంకంరెడ్డి బుజ్జి, అండు బోయిన గోవింద్, కుందం సత్యవేణి, తైలం గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

## నగరం ఎస్‌విఆర్ఎం కళాశాలలో యాంటీ ర్యాగింగ్, ఎస్పీ వకుల్ జిందాల్ విద్యార్థులకు అవగాహన



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్.25.యువత గంజాయి, హెరైన్, సిగరెట్ వంటి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు.జిల్లాలోని అన్ని కళాశాలల్లో యాంటీ రాకింగ్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. ప్రతి కళాశాలలో యాజమాన్యం పర్యవేక్షణలో యాంటీ ర్యాగింగ్ టీం ఏర్పాటు చేశామన్నారు.ప్రత్యేక నిఘా వ్యవస్థ ర్యాగింగ్ నియంత్రణ కోసం పనిచేస్తుంది.ఒక్కసారి విద్యార్థిపై ర్యాగింగ్ కేసు నమోదైతే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత ఉండదన్నారు.మహిళలను గౌరవించాలనీ.మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ బాలికలపట్ల అసభ్యంగా ప్రవర్తించేవారిపై పోక్సోచట్టం ప్రయోగిస్తామన్నారు. జిల్లా ఎస్పీతో పాటు రేపల్లె సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. మురళీకృష్ణ , రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ , డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ , కాలేజీ సెక్రటరీ %ఁ% కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి , ఇతర పోలీసు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంబించిన జడ్పీటీసీ యలమంద



పల్నాడుజిల్లా, దుర్గి ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్ర మైన దుర్గి జడ్పీ. హైస్కూల్ నందు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లి ఖార్జున రావు సారధ్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను జడ్పీటీసీ శెట్టి పల్లి యలమంద శుక్రవారం రిబ్బన్ కట్ ప్రారంబిం చారు.జడ్పీటీసీ మా ట్లాడుతూ యలమం దవిద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధనకై కృషిచేసి ఉ న్నతస్థాయికి చేరు కోవాలన్నాల . యంఇ ఓ అ ల్లి సురేష్ మాట్లా డుతూ మానవ పరి ణామ క్రమాన్ని సైన్స్ ద్వారా తెలుసు కోవ చ్చు అన్నారు. సైన్స్ ధ్వారానే అనేక మంది మేధావులు గా ఎదిగా రని,మీరుకూడా పట్టు దల కలిగి విజ్ఞానాన్ని సమపార్జించు కొని ఉ న్నత శిఖరాలను అధి రోహించిన్నారు.ఉపాద్యాయులు సూచనల తో విద్యార్థులు తమ మేధాశక్తితో వివిధ ర కాలుగా రూపొందిం చిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రేక్షకులను ఆశ్చర్యచకి తులను గావించాయి. కొంత మంది విద్యార్థు లు సైన్స్ ,గణితం సాంఘీకశాస్త్రాలలో తయారు చేసిన పరి కరాలను గురించి వివ రించారు.ఈకార్యక్రమంలో యసెస్మి చైర్మన్ తోటకూర వెంకటే శ్వ ర్లు,గ్రామ పంచా యతీ సర్పంచ్ చాట్ల రమేష్, గ్రామ పెద్దలు, ఉపా ద్యాయులుపాల్గొన్నారు

# ఘనంగా మూడవరోజు పల్నాటి వీరుల తిరుణాల





కారంపూడి..నవంబర్25...ప్రజాపాలన...ప్రతినిధి...బ్రహ్మనాయుడు నేతృత్వంలో మాచర్లను పలిస్తున్న మలిదేవాదుల వనవాసం అనంతరం తన రాజ్యాం అప్పగించాలంటూ గురజాలను పలిస్తున్న నలగామ రాజు వద్దకు అలరాజును రాయబారిగా పంపగా అది వికటించటంతోనే పల్నాటి యుద్దానికి బీజం పడిందని చారిత్రిక కధనం. పల్నాటి విరాధనోత్సవలలో రెండవ రోజైన గురువారం రాయబారం ఘట్టాన్ని అత్యంత రసవత్తంగా నిర్వహించారు. వీర్ల ఆలయంలో అలనాటి చారిత్రిక సన్నివేశాలు ఇతివృత్తంగా మాలిదేవాదులు కోడిపందెంలో ఓడిపోవుటతో ముందస్తుగా జరిగిన ఒప్పందం మేరకు బ్రాహ్మనాయుడు, మలిదేవాదులు వారి అనుచరులు రాజ్యం వదిలి 7 సంవత్సరాలు వనవాసము పూర్తి చేసుకొని మేడిపి (నేడు ప్రకాశం జిల్లా )లో వుంటున్నారు. ఒప్పంద గడువు తిరి 6 నెలలు కావటంతో తమ రాజ్యాన్ని తిరిగి పొందెందుకుగాను ఆ సమయంలో నలగామరాజు అల్లుడు పేరిందేవి భర్త అలరాజు రాయబారం కోసం బ్రహ్మనాయుడు గురజాల పంపుతాడు. అలారాజును రాయబారం పంపే సమయంలో అతని తల్లి “ చెల్లెమ్మ “ బ్రహ్మనాయునితో ఇలా అంటుంది. వీరాగ్రేసులైన పెద బాలరాజును గాని నీ మానసపుత్రుడు పల్నాటి రాజ్య సర్వసైన్యధ్యక్షులు మాల కన్నమదాసు, నీ కుమారుడు బాలచంద్రున్ని కానీ పంపవచ్చుగా అని పేర్కొంటుంది. కోడి పందెములో గురజాల వారు చేసిన మోసమును దుర్మార్గను తెలిసి కూడా దర్మం, న్యాయం పేరిట మనలను ఓటమి అంగీకరించమన్నపుడు నిష్పక్షపాతంగా వ్యవహారించిన ధర్మమూర్తి అలరాజు అని బ్రహ్మనాయుడు కొనియాడతాడు. అలరాజుకు అంగరక్షకుడిగా పంపటవే కాకుండా మహిన్వితమైన తులసి మాలను ధరింపజేసీ పంపుతానని బ్రాహ్మనాయుడు పేర్కొంటాడు. దీనితో అలరాజు రాయబారం వెళ్లేందుకు తల్లి అంగీకరిస్తుంది. ఈ క్రమములో వారు మార్గమధ్యలో కండ్లేరు దాటవలసివస్తుంది. ఆ మార్గంలో బాలచంద్రుడు అటుగా వస్తాడు. ఇరువురు ఏరు దాటు విషయంలో సరదాగా ఓ పందెం కాస్తారు. ఓడిన వారు నిలువు దోపిడీ గావించాలని షరతు. ఈ పందెంలో అలరాజు అలరాజు ఓడిపోవటంతో నిలువు దోపిడీగా అన్ని ఆభరణములతో పాటు బ్రాహ్మనాయుడు దరింపజేసిన తులసి మాలను కూడా తీస్తాడు. అనంతరం అలంకరణ పూర్తి చేసుకున్న అలరాజు తులసిమాలను ధరించుట మర్చిపోయి గురజాలకు వెళ్తారు. గురజాల రాజ్య మంత్రిణి నాగమ్మ దౌత్యమునకు సహకరించపోగా సూదిమోపినంత నేల కూడా ఇవ్వమని పేర్కొనగా రాజు అయిన నలగామరాజు కోపోద్రేకమును అలరాజు పై వ్యక్తం చేస్తాడు. దీనితో సహనానికి విలువలేకుండా పోయింది పల్నాట రక్తము ఏరులై పరవలసిందే అంటూ అలరాజు యుద్ధ ప్రకటన చేస్తున్నాను. సిద్ధంకండి.. విజయమెా.. వీరస్వర్గ మెా రణరంగంలో తేల్చుకుందాం అని తన సూర్య భేతాళామనే ఖడ్గమును తీసి విరావేశము ప్రదర్శిస్తారు. తిరుగు ప్రయాణ మార్గంమధ్యలో చర్లగుడిపాడు సమీపాన మంత్రి నాయకురాలు నాగమ్మ కుతంత్రంతో తంబళ్లజీయర్ సహకారంతో అలరాజు పై విశాప్రయెాగం చేయించి చంపిస్తుంది. దీనితో ఆగ్రహం వ్యక్తం చేసిన బ్రహ్మనాయుడు యుద్ధం ఆసన్నమైందని ప్రకటచేస్తారని చారిత్రక కధనం. అలనాటి కధా సన్నివేశాలను బ్రహ్మనాయుడు వేషధారణలో పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు పీఠం నిర్వాహకులు బి. విజయ్ కుమార్ విరచారవంతులు తమ తమ కోణతములతో పాల్గొన్నారు.

## బి.ఎస్ ఎన్.ఎల్ కు పూర్వ వైభవాన్ని చేకుర్చాలి

**నెట్ వర్క్ లో తరచూ అంతరాయాలు**

**అగచాట్లుకు గురవుతున్న వినుయోగాదారులు**

**టెలికాం జిల్లా సలహా కమిటి తోలి సమావేశంలో సభ్యుల ఆందోళన**



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా పట్టణ ప్రాంతాలలో సెల్ ఫోన్ నెట్ వర్క్ తరచు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతూ ఉండటం వాల్ల వినియోగాదారులుకు తీవ్ర అగచాట్లుకు గురవుతూ ఉన్నారంటూ గుంటూరు బి.ఎస్ ఎన్.ఎల్ భవన్ లో శుక్రవారం జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సలహా కమిటి తోలి సమావేశం లో సబ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థలో ప్రయివేటు సంస్థలకు దీటుగా బి.ఎస్ ఎన్.ఎల్ ను తీర్చిదిద్ది తిరిగి పూర్వ వైభవాన్ని చేకూర్చాలని సభ్యులు కోరారు.నరసరావుపేట పార్లమెంట్ సబ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ముక్యంగా శివారు గ్రామాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థ సక్రమంగా లేదని .. సరి కొత్త టెక్నాలజీతో 4జి సౌకర్యం కల్పించాలన్నారు. నేడు అన్ని విద్యా సంస్థలలో తరగతులు, రేషన్, విద్యార్థుల హాజరు తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రేషన్ ఇతర పలు పధకాలన్నీ ప్రస్తుతం ఆన్ లైన్ పై ఆధారపడి ఉందన్నారు. ఆర్ధిక పరిసమస్యలు ఉంటే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని అన్నారు. టెలికాం జిల్లా సలహా కమిటి సభ్యులు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ బి.ఎస్ ఎన్.ఎల్ కార్యాలయాలు, ఎక్సేంజ్‌లలో పరిశుభ్రత పూర్తిగా లోపించిందని, వినియోగదారుల ల్యాండ్ ఫోన్ డిస్ కనెక్షన్‌లకు డిపాజిట్ వాపస్‌లో అంతులేని జాప్యం జరుగుతుందన్నారు. ల్యాండ్‌ఫోన్ కనెక్షన్‌కు కేబుల్ సౌకర్యం లేదని చెబుతున్నారని అన్నారు.గుంటూరు టెలికాం జిల్లా జి.ఎం. వై రవీంద్రనాథ్ మాట్లాడుతూ డ్రైనేజ్ కోసం స్థానిక సంస్థలు, విద్యుత్ శాఖలు ముందస్తు సమాచారం లేకుండా జరిపే తవ్వకాల వల్ల కేబుల్ దెబ్బతింటున్నదని, దీన్ని గుర్తించి సరిచేసేందుకు సమయం పడుతున్నదని అన్నారు. జిల్లలో ఫోర్-జి కి అనుమతి లభించిందన్నారు. కాలం చెల్లిన సిగ్నేలు బ్యాటరీలు కూడా కొంత కారణమంటూ త్వరలో సరిచేస్తామన్నారు.లాండ్ లైన్ ఫోన్ కాన్సిలేషన్ డిపాజిట్‌ను ఇప్పుడు తక్షణమే అందచేస్తున్నామన్నారు. జి.ఎం. రవీంద్రనాథ్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఎం.పీ లు శ్రీ కృష్ణ దేవరాయలు, గల్లా జయదేవ్, ఆళ్ల అయోధ్యరామి రెడ్డి, సభ్యులు షేక్ అబ్దుల్ రహీం, టి.రాజగోపాల్, హరీష్ ఆన్‌లైన్‌లో పాల్గొనగా నిమ్మరాజు చలపతిరావు , యు.సురేష్ కుమార్ తోపాటు డి.జి.ఎం లు పి.కోటేశ్వరరావు, ఎస్.నాగ శేషయ్య, ఇంకా 15 మంది పైగా టెలికాం అధికారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం సజీవ పత్రం: గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుక**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: మారుతున్న సమాజం, ప్రజల అవసరాల అనుగుణంగా సవరణలకు పూర్తి అనుకూలంగా ఉన్నందున భారత రాజ్యాంగం సజీవ పత్రంగా ప్రపంచ రాజ్యాంగ మేధావుల పిలుపును అందుకుంటుందని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్, న్యూఢిల్లీ లోని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ సంయిక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిసోడియా కీలకోపన్యాసం చేసారు. 'భారత రాజ్యాంగం యొక్క తత్వశాస్త్రం' అనే అంశంపై సిసోడియా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడానికి నాడు చేసిన ప్రయత్నాల గురించి ప్రజలకు తెలియనప్పటికీ, నేడు వారి జీవన గమనం సజావుగా సాగుతున్నందున రాజ్యాంగాన్ని సాధారణంగా తీసుకుంటున్నారన్నారు. భారతదేశంతో పాటు స్వాతంత్ర్యం పొందిన పొరుగు దేశాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, వారు తొమ్మిదేళ్ల తర్వాత మాత్రమే తమ రాజ్యాంగాన్ని తీసుకురాగలరని, మనం స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్లలోపే భారత రాజ్యాంగాన్ని ఆమోదింప చేసుకున్నామని గుర్తు చేసారు. పొరుగు దేశ రాజ్యాంగం భారత రాజ్యాంగ స్దాయిని అందుకోలేక పోయిందన్నారు. మనం అందరం అనుభవిస్తున్న అధికారానికి మన రాజ్యాంగమే మూలమని వసుధైవ కుటుంబం, సత్యమేవ జయతే, సర్వజన హితయ, సర్వజన సుఖాయ వంటి మన ప్రాచీన సూత్రాల ప్రకారం రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులకు హామీ ఇస్తుందని సిసోడియా అన్నారు. రాజ్యాంగం అందించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు బాగా సరిపోతుందన్నారు. స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగసాగేలా రాజ్యాంగం స్పష్టత నిచ్చిందని, ఫలితంగానే ప్రపంచంలో భారత దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించిందన్నారు. ఫెడరలిజం అనేది రాజ్యాంగం యొక్క తత్వశాస్త్రం, ఆత్మ వంటిదన్నారు. ఒకప్పుడు భారత దేశాన్ని పరిపాలించిన యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇప్పుడు భారత సంతతికి చెందిన వ్యక్తి ప్రభుత్వానికి సారథ్యం వహించడంతో చరిత్ర పూర్తి వృత్తాన్ని తీసుకున్నట్లయ్యిందన్నారు. సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ స్వభావం మన రాజ్యాంగం యొక్క ప్రత్యేక లక్షణంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ తత్వవేత్తగా నిలిచిన ఆచార్య నాగార్జున ఖ్యాతిని కొనసాగించాలని సిసోడియా విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉద్బోధించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి అచార్య పి.రాజ శేఖర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, రెక్టార్ అచార్య పి.వరప్రసాద మూర్తి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ నుండి అచార్య వై అశోక్ కుమార్, రిజిస్ట్రార్ అచార్య బి. కరుణ, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ అచార్య స్వరూప్ రాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు రాజ్యాంగ దినోత్సవం మహాసభకు, రాజరత్న ఆశోక్ అంబేద్కర్



అమలాపురం నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి. : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య మాల అనుబంధ కులాల నాయకులు పత్రికా సమావేశం శుక్రవారం డి బి లోక్ అధ్యక్షతన ,అమలాపురం గణపతి హోటల్ అడిటోరియం లో నిర్వహించారు. నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విజయోత్సవం, తో పాటు మాలల ఆత్మీయ సమ్మేళన మహాసభ 26 శనివారం అమలాపురం పట్టణ సమీప కామనగరువు వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మూడు అంశాలతో కూడిన ఈ మహాసభను విజయవంతం చేయాలని శుక్రవారం అమలాపురం గణపతి రెస్టారెంట్ లో సాధన సమితి అధ్యక్షుడు డి బి లోక్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాకు ఎవరూ శత్రువులు లేరు, కేవలం రాజ్యాంగము ద్వారా మాకు సంక్రమించిన హక్కుల సాధనకు మరియు అంబేద్కర్ విగ్రహాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మాత్రమే న్యాయం కొరకు మరియు జాతి రక్షణ కొరకు ఈ సభను ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమంలో ఐక్యమత్యాన్ని దశా దిశల విస్తరింపజేసి దళితులు ఆత్మగౌరాన్ని సామరస్యతను నిలబెట్టి ఈ సభలో, ముందుగా అమరులైన 25 మంది యోధులకు నివాళులు అర్పిస్తామని, ఆయన అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా, అంబేద్కర్ మనవలు రాజారత్నం అశోక్ అంబేద్కర్, జే బి రాజు మరియు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున సుమారు 70నుండి,80 వేల మంది మాలలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, ఈ కార్యక్రమానికి అంబేద్కర్ జిల్లాలో ఉన్న 22 మండలాల మాలలు అందరూ తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంగా బాబురావు, ఇసుక పట్ల రఘుబాబు, గెడ్డం సురేష్ బాబు, నక్క సంపత్, జడ్పిటిసి సభ్యులు గెడ్డం సంపద రావు, గన్నవరపు శ్రీనివాసరావు, పందిరి శ్రీహరి,కోటా రామ్మోహన్ రావు, ములపర్తి సత్యనారాయణ, యాళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కింజరావు అచ్చెన్నాయుడు మరియు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ టి ఎన్ ఎస్ ఎఫ్ విభాగం నందుప్రధాన కార్యదర్శిగా – ఎనుమల రాంబాబు నియమితులు అయ్యిన సందర్భంగా విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ, తెలుగుదేశం పార్టీ గళాన్ని ప్రజల్లోకి తీసుకు వెళుతూ , తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పాటు పడాలని మనసారా కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ

## అభిరామ్ ఉచిత మెగా వైద్య శిబిరం



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రమైన గోకవరంలో ఆదివారం రాజమండ్రి చెందిన అభిరామ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలు నుండి 12 గంటల వరకు గోకవరంలో ని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయడంతో పాటు థైరాయిడ్ సమస్యలు, అధిక రక్తపోటు(బిపి),పి సి ఓ డి సమస్యలు, పిల్లలలో ఎత్తు పెరుగుదల సమస్యలు,మగవారిలో సెక్స్ హార్మోన్ సమస్యలు, మగవారిలో రొమ్ము పెరుగుదల మరియు అన్ని రకముల హార్మోన్ సమస్యలు చూడబడతాయని డాక్టర్ ఎంవీ శేఖర్ రెడ్డి తెలిపారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువనేత కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: ఆనందపురం మండలం ఆనందపురం పంచాయతీ కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన శ్రీశ్రీ జయ సంతోషి మాత 35వ వార్షికోత్సవ సందర్భంగా ఆనందపురం గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు పాల్గొని ఆనందపురం మండలంలో అమ్మవారిని పలు పంచాయతీల నుంచి భక్తుల తండోపతండాలుగా వచ్చి అమ్మవారి దీవెనలు ఆశీస్సులు పొందుతున్నారని కోరిన వరాలను ఇచ్చే కల్ప వాల్లి శ్రీ సంతోషిమాత అని వివరించారు అలాగే ప్రతి శుక్రవారం అన్నదానాలు కార్యక్రమాలు చేస్తున్నారు కని దానికి వంట వండటానికి వంట సాలా లేదు అని దిని నిమిత్తం గ్రామస్థులు నాయకులు చొరవ తీసుకుని ఆలయానికి వంట సాలను ఏర్పాటు చెయ్యాలని తెలియజేశారు అదే విధంగా ఆలయ ధర్మకర్త జగన్ ఆలయాన్ని దర్శించడానికి విదేశాల నుంచి రావడం విశేషం అని ఈ కార్యక్రమంలో ముడసల శ్రీను, శ్రీనాథ్ నారాయణరావు ఎక్స్ కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్, కొట్టాడా రెడ్డి బాబు ఎక్స్ ఏ ఎం సి మెంబర్ తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25:భారత్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగాఈనెల 26 శనివారం ఉదయం తొమ్మిది గంటలకు పెద్దిపాలెం గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఓఎస్జి ఫౌండేషన్ ,వెంపాడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దళాయి శివ ఒక ప్రకటనలో తెలిపారు. ఓ ఎస్ జి వెంపాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొన్న యువతీ యువకులకు లక్ష రూపాయల వరకు బ్లడ్ బ్యాంక్ వరీ సహకారంతో ఏడాది కాలం పాటు ఇన్సూరెన్స్ కూడా చేయిస్తున్నారు ఈ కార్యక్రమంలో యువకులు, సానుభూతిపరులు, గ్రామస్తులు పాల్గొని రక్తదానం చేయాలన్నారురక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు.ఓ ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా, గర్భిణీలు, అత్యవసర ప్రమాదాల్లో ఉన్న వ్యక్తులకు రక్తాన్ని అందిస్తుందన్నారు. ఓ ఎస్ జి చేస్తున్న చిన్న ప్రయత్నంలో మీరు కూడా భాగస్వాములు కాగలరని భావిస్తున్నాము. రక్తం సృష్టించబడదనిరక్తదానం ద్వారానే సాధ్యపడుతుందన్నారు18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చును అన్నారురక్త దానం చేయండి మరొకరికి ప్రాణదాతలు కండిరక్తదానం సేసి మానవత్వాన్ని చాటుదాం మీ ఓ ఎస్ జి ఫౌండేషన్ దళాయి శివ.

## జిల్లా పరిషత్ హై స్కూల్ కి సీలింగ్ ఫ్యాన్ బహుకరణ



దాచేపల్లి ప్రజా పాలన న్యూస్.. పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ ముత్యాలంపాడు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు 10 వ తరగతి పూర్వ విద్యార్థులు ఆర్తి మరియు ప్రియాంక తండ్రి ప్రజాపతి వలియారం ఒక సీలింగ్ ఫ్యాన్ ను బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థునిలు పట్ల ఉపాధ్యాయులు హర్ష వ్యక్తం చేశారు. అదేవిధంగా వారు ఉన్నత చదువులు చదువుకోవాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్యాం కుమారి ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు ,విజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్ల ఏర్పాటుపై పలు ఫిర్యాదులు
## ఎన్.ఓ.సి.లపై విచారణ చేయాలి: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



బాపట్ల జిల్లా ప్రజాపాలన నవంబర్. 25: బాపట్ల జిల్లాగా ఏర్పడిన నాటినుంచి తహసిల్దార్లు జారీ చేసిన ఎన్.ఓ.సి. లపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో అధికారులు, సిబ్బందితో శుక్రవారం స్థానిక కలెక్టర్,ఛాంబర్లోఆమెసమావేశమయ్యారు.అక్రమ లేఅవుట్ల ఏర్పాటుపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఎన్.ఓ.సి.లపై విచారణ చేయాలని కలెక్టర్ తెలిపారు. అందుకు సంబంధించిన దస్త్రాలను.పరిశీలించాలన్నారు. అక్రమ లేఅవుట్ల క్రమ బద్ధీకరణ కోసం జరిమాన చెల్లింపులపై యంత్రాంగం దృష్టి పెట్టేలా చూడాలన్నారు. ఎన్.ఓ.సి.ల జారీపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రతివారం సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. వివిధ పన్నుల రూపంలో, సేవల వినియోగంలో ఆదాయం వివరాలు ఇవ్వాలన్నారు. వాలంటీర్ల ఖాళీల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. 459 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు, వాటి నిర్వహణపై నివేదిక ఇవ్వాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ద్వారా వచ్చే వర్మీ కంపోస్ట్ ఎరువు విక్రయాల ద్వారా ప్రభుత్వానికి వస్తున్న ఆదాయ వివరాలు తెలపాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని విజయకృష్ణన్ చెప్పారు. మండల ప్రత్యేక అధికారులుగా నియమితులైనవారంతా విధిగా గ్రామ, వార్డు సచివాలయాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేలా కంట్రోల్ రూమ్లోని అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. విధుల నిర్వహణలో మరింత మెరుగుపడాలని అధికారులు, సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. నాడు-నేడు కార్యక్రమంలో చేపడుతున్న పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ వైద్యశాలల పనుల పురోగతిపై నివేదిక పంపాలన్నారు. వైద్య సేవలు ప్రజలకందేలా అధికారుల పర్యవేక్షణ మరింత పెరగాలన్నారు.సమావేశంలో సి.పి.ఓ. జి. భరత్, డి.పి.ఓ. రమేష్, వివిధ శాఖల కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ ని కలిసిన విశ్వజనని ఫౌండేషన్ బొగ్గారపు బ్రహ్మానందం



పల్నాడు జిల్లా: నరసరావుపేట నవంబర్ 25 :(ప్రజా పాలన ప్రతినిధి): విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సేవ రత్న పురస్కారాల అవార్డుల ప్రధాన ఉత్సవాలను పురస్కరించుకొని నేడు విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఫౌండేషన్ అధ్యక్షులు బొగ్గారపు బ్రహ్మానందం పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి రవిశంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీని దుశ్యాలవతో సత్కరించి మెమొంటో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రకటించిన అనంతరం నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి అత్యంత చాకచక్యంతో ఎన్నో కేసులను ఛేదిస్తూ ప్రజల మన్నలను పొందిన ఎస్పి రవిశంకర్ రెడ్డిని కమిటీ సభ్యులతో అభినందించడం జరిగినది. విశ్వజనని ఫౌండేషన్ వాళ్లు చేస్తున్న కార్యక్రమాలను ఎస్పి రవిశంకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం, స్వర సుధా కొత్త మాసు సుధాకర్, ఆర్యవైశ్య సమాజం కార్తీక మాస వన సమారాధన కమిటీ చైర్మన్ మామిడి రాజకుమార్ మీడియా మిత్ర ఇంచార్జ్ , గరుడవేగ ఎడిటర్, కొణిజేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ స్ఫూర్తి యాత్రను జయప్రదం చేయండి:డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్

నవంబర్ 26వ తేదీన భారతదేశ వ్యాప్తంగా జరుపుతున్న "భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవము"ను పల్నాడు జిల్లాలోని మండల కేంద్రమైన రొంపిచర్లలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ తెలిపారు.భారత ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో అంబేద్కర్ 125వ జయంతి సంధర్భంగా అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించి ఆ సంవత్సరం నవంబర్ 19న అధికారిక ప్రకటన చేసిందని తెలిపారు.ఇంతటి గొప్ప పండుగను వాడవాడలా గ్రామగ్రామానా ఘనంగా జరుపుకోవాలని రమేష్ కుమార్ అన్నారు.ఈ సంధర్భంగా నవంబర్ 26న శనివారం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు రొంపిచర్లలోని చెరువుకట్ట సెంటర్ వద్ద నుండి భారత రాజ్యాంగ స్ఫూర్తి యాత్రను ప్రారంభించి రొంపిచర్ల గ్రామ శివారు వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి కుల,మత,రాజకీయాలకు అతీతంగా ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## వైకాపా పాలనలో ఇదేం కర్మ అంటున్న గిరిజనులు: ఎం దారు నాయక్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి.)వైకాపా పాలనలో ఇదేమి కర్మ అని గిరిజన నాయకులు ఎం గారు నాయక్ అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. దారు నాయక్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారు నాయక్ మాటాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్టీలకు సంబంధించి 12 సంక్షేమ పధకాలను రద్దు చేయటంతో ఇదేం కర్మ అని గిరిజనులు బాధపడుతున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక కులాల, ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, అంతేకాకుండా గత నెల 19వ తేదీన జీవో నెం . 52ను తీసుకొచ్చి ఇతర కులాలను ఎస్టీల్లో చేరుస్తున్నా రంటూ జీవో తీసుకురావటం జరిగిందని, ఏక సభ్య కమిషన్ స్యామ్యూల్ ఆనంద్ వేయటం దారుణ మని, ఆ జీవో ను రద్దు చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహాన్ రెడ్డి పాదయాత్ర సమయంలో గిరిజనులకు అనేక హామీలను ఇచ్చి, ఇప్పుడు అధికారం లోకి రాగానే గిరిజనులను చిన్న చూపు చూస్తున్నారన్నారని, బెస్ట్ ఎవైలబుల్ స్కిం వలన 42 వేల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని, విదేశీ విద్య, ల్యాండ్ పర్చేస్ స్కీం లను సంక్షేమ పథకాలు రద్దు చేయటం, ఎస్టీ లకు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు కరెంట్ బిల్లులతో గిరిజనులను బాదేస్తున్నాడని, దాంతో గిరిజనులు అంతా రోడ్డున పడ్డారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లా కి చెందిన గిరిజనుడైన వెంకటేశ్వర్లని అక్కడ ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్ ఇద్దరు కలిసి హత్య చేశారని, ఇది ప్రభుత్వానికి కనిపించటం లేదా అని అన్నారు. గిరిజనులకు %చీుఖీ ఱజ% కార్పొరేషన్ ద్వారా కేంద్రం నుంచి వచ్చే నిధులను కూడా ఈ ప్రభుత్వం దారి మళ్ళిస్తుందని, అవినీతి అంటే %ఞణూ% లో పై స్థాయి అధికారి నుంచి క్రింది స్థాయి అధికారి వరకు గిరిజనులను పట్టించుకోకుండా వారికి రావాల్సిన నిధులను దోచుకుంటున్నారని, ఈ ప్రభుత్వం గిరిజనులను ఇలాగే చిన్న చూపు చూస్తూ ఉంటె రాబోయే ఎన్నికల్లో గిరిజనులు తమ ఓట్ల ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటా నాయక్, ఎస్టీ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు మాట్లాడుతూ ఈ వైసిపి ప్రభుత్వం ఏదైతే భూ సమగ్ర సర్వే అనే పేరుతో ఏదైతే రెవెన్యూ డిపార్ట్ మెంట్ తో సర్వే చేయాలనుకోవటం చాలా అమానుషం అని, ప్రస్తుతం రైతులందరూ ఏ సమస్యలు లేకుండా ఉంటున్నారని, ఇప్పుడు ఈ భూ సర్వే తో రైతులు అనేక సమాసాలను ఎదుర్కొంటుందన్నారు. ప్రభుత్వం భూ సర్వే పేరుతో రైతులకు హక్కులు కల్పించేది ఏంటని, తమ తండ్రి, వారసత్వం ద్వారా తమకు హక్కులు గత బ్రిటిష్ ప్రభుత్వం లోనే వచ్చాయని అన్నారు. దాదాపు భూ సర్వే పేరుతో ప్రభుత్వం 12 వేల కోట్లు రెవెన్యూ డిపార్ట్ మెంట్ కు వెచ్చిస్తున్నారని, వైసిపి నాయకులు ప్రభుత్వ భూములను తప్పుడు సర్వే నెంబర్లతో దోచుకుంటున్నారని, అమరావతికి భూములు ఇచ్చిన రైతులు బాధపడుతున్నారని, రైతుల ఉసురు ఈ వైసిపి నాయకులకు తగల కుండాపోదన్నారు.





## పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ 43వ వివాహ వార్షికోత్సవ వేడుకలు

గుంటూరు: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ మరియు బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నమ్మి అప్పారావు అజయ్ కుమారి ల 43వ పెళ్లిరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేయించి పెళ్లిరోజు పండుగ జరుపుకుంటున్న నమ్మి అప్పారావు కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంగా పార్స్ స్టేట్ ఈసీ మెంబర్ ఉప్పుతల శివయ్య వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

## గుడివాడ మల్లాయి పాలెం టిడ్కో ఫ్లాట్ల లే అవుట్ లో లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. గుడివాడ టిడిపి కార్యాలయం నుండి టిడ్కో ఫ్లాట్ల వరకు ర్యాలీ నిర్వహించిన టిడిపి శ్రేణులు, ఇదేమి కర్మ అంటూ ఫ్లాట్ల వద్ద నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మోకాళ్ళ లోతులో బురదమయంగా ఉన్న టిడ్కో లేఅవుట్ రహదారిలో దిగిన తెలుగు మహిళలు జగనన్న సాధించిన పురోగతి ఇది అంటు వినూత్నంగ నిరసన వ్యక్తం చేశారు. కళకళలాడాల్సిన టిడ్కో లేఅవుట్ స్మశానంలా మారిందని, డిసెంబర్ 21న గుడివాడ రానున్న సీఎం ను లబ్ధిదారులతో కలిసి దిగ్బంధిస్తామని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వివక్షకు ముగింపు పలకండి



నూజివీడు నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ఆగిరిపల్లి లో డాక్టర్ వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో శుక్రవారం జెండర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం బొలగాని రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షతకు ఇక ముగింపు పలికేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఇందుకోసం లింగ వివక్షతకు ఇక ముగింపు అనే కార్యక్రమాన్ని నవంబర్ 25వ తేదీ నుండి డిసెంబర్ 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్త్రీ, పురుష భేద భావం లేకుండా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. అనేక రంగాలలో పురుషుల కంటే స్త్రీలే అధిక సంఖ్యలో ప్రతిభ కనపరుస్తూ ముందడుగు వేస్తున్నట్లు సోదాహరణంగా వివరించారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. తల్లిగా, సోదరిగా, కుమార్తెగా ప్రతి అంశం లో స్త్రీ పాత్ర ప్రముఖంగా ఉన్నట్లు తెలిపారు. మహిళలపై జరిపే ఏ విధమైన హింస నైనా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు, బలవంతపు వివాహాలు వ్యతిరేకిస్తూ బాలికలు, మహిళలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. "నేటి బాలికలే రేపటి వెలుగులు, బాలికలను రక్షించుకుందాం" వంటి నినాదాలు చేస్తూ,ప్రతిజ్ఞ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ అనూష, మండల తహసిల్దార్ ఎం భాస్కరరావు, ఎండిఓ డి సుహాసిని, ఎంఈఓ పి రత్నకుమార్, ఏవో పి చెన్నారావు, ఏ పీ ఓ మీనాక్షి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి రాఘవమ్మ, బి శివకుమారి, గ్రామీణ ప్రాంతాలలోని సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, ఎమ్మెస్ ఓబి సభ్యులు, సీసీలు, డాక్టర్ వైయస్సార్ కేపీ సిబ్బంది, వివో ఏలు, ఎస్ హెచ్ జి మహిళలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ బేతపూడి పద్మారావు మృతి



విస్సన్నపేట, ప్రజాపాలన ప్రతినిధి: విస్సన్నపేటకు మాజీ రిటైర్డ్ ఉద్యోగి బేతపూడి పద్మారావు శుక్రవారం ఉదయం అనారోగ్య కారణాల వలన మృతి చేశారు. ఆయన గతంలో ఫైర్ ఆఫీసర్ గా పనిచేశారు. పలువురు గ్రామ ప్రముఖులు, రిటైర్డ్ ఉద్యోగులు ఆయన మృత దేహంకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## పల్నాటి చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎంపీ కలెక్టర్ ఎస్పీ



కారంపూడి...నవంబర్25..ప్రజాపాలన.. ప్రతినిధి...: ఒంగోలుకు చెందిన రచయిత ధర్నా సి చిరంజీవి రచించిన పల్నాటి వీర చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక వీర్ల దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం జరిగింది చాపకుడు కార్యక్రమంలో పాల్గొనేందుకు కారంపూడి వచ్చిన మాచర్ల ఎమ్మెల్యే జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ జిల్లా ఎస్పీ శివ శంకర్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన పల్నాడు చరిత్రను పుస్తక రూపంలో రచించిన రచయిత ఒంగోలుకు చెందిన చిరంజీవి నీ అభినందించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు పల్నాటి వీరాచార పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ పుస్తకాన్ని ప్రముఖులకు అందజేశారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ స్ఫూర్తి యాత్రను జయప్రదం చేయండి

**డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 25 (ప్రజా పాలన ప్రతినిధి): నవంబర్ 26వ తేదీన భారతదేశ వ్యాప్తంగా జరుపుతున్న ''భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవము''ను పల్నాడు జిల్లాలోని మండల కేంద్రమైన రొంపిచర్లలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించి ఆ సంవత్సరం నవంబర్ 19న అధికారిక ప్రకటన చేసిందని తెలిపారు. ఇంతటి గొప్ప పండుగను వాడవాడలా గ్రామగ్రామానా ఘనంగా జరుపుకోవాలని రమేష్ కుమార్ అన్నారు. ఈ సంధర్భంగా నవంబర్ 26న శనివారం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు రొంపిచర్లలోని చెరువుకట్ట సెంటర్ వద్ద నుండి భారత రాజ్యాంగ స్ఫూర్తి యాత్రను ప్రారంభించి రొంపిచర్ల గ్రామ శివారు వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కుల,మత,రాజకీయాలకు అతీతంగా ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.

## వల్లభనేని బాలసౌరి ఆత్మీయ సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: అంజుమన్ కమిటీ భవనంలో పట్టణంలోని ముస్లిం మైనారిటీ పెద్దలతో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా బాల సౌరి అన్నారు. అంజుమన్ భవన అదనపు అంతస్తు నిర్మాణానికి 20 లక్షల ఎంపీ నిధుల మంజూరు ఉత్తర్వులను అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ రహ్మతుల్లా షరీఫ్, కార్యదర్శి సర్ తాజ్ పాష, మైనార్టీ ఎంపీ వల్లభనేని బాలసౌరి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రహ్మతుల్లా, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, పెద్ద సంఖ్యలో గుడివాడ ముస్లిం సోదరులు, మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో గంజాయి కలకలం



ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్25):పల్నాడు జిల్లా, ముపాళ్ళ మండలం:మాదల అడ్డరోడ్ వద్ద భారీగా గంజాయి స్వాదినం, తొండపి గ్రామానికి చెందిన జాన్ సైదా (29) అదుపులోకి తీసుకొన్న పోలీసులు, రెండు కేజిల 900 గ్రాముల గంజాయిస్వాదినం,వైజాగ్, కాకినాడ, బారాంపురా, రంపచోడవరం నుండి సరఫరా చేస్తున్నట్లు సత్తెనపల్లి పోలీసుల విచారణలో వెల్లడి, కేసు నమోదుచేసి విచారిస్తున్న పోలీసులు.

# 74 లక్షలతో ముత్తనపల్లి గ్రామానికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**







పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 25 (ప్రజాపాలన ప్రతినిధి)74 లక్షల రూపాయలతో ఉత్తమ పల్లి గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం పూర్తిగా ఏర్పాటు చేస్తున్నామని నరసరావు పేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముత్తనపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం రొంపిచర్ల మండలంలోని ముత్తనపల్లి గ్రామంలో పర్యటించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి.. మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు. మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాశ్వతంగా మంచినీటి సమస్యను లేకుండా మొత్తం పల్లి గ్రామానికి 74 లక్షల రూపాయలతో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు అదేవిధంగా మొత్తం పల్లి గ్రామంలో నాడు నేడు కింద 16 లక్షల రూపాయలతో స్కూలు బిల్డింగ్ నిర్మించి పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు గ్రౌండ్ లేకపోతే పిల్లలు ఇబ్బంది పడుతున్నారని స్కూలు గ్రౌండ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు అమ్మబడి విద్యా జీవన రైతు భరోసా జగనన్న గోరుముద్ద వంటి పథకాలను ప్రతి ఇంటికి అమ్ముతున్నాయని తెలిపారు జగనన్న పాలనలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు గ్రామంలో కోట్ల రూపాయల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు అందివ్వాలి: ఎమ్మెల్యే కొండేటి



పి. గన్నవరం నవంబర్ 25, ప్రజాపాలన ప్రతినిధి.:గురువారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయపు సమావేశపు హాలులో నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తొలి సాగు నీటి పారుదల సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి. గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు ,కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ..రైతులకు రవి సీజన్లో సాగునీరు అందలేదన్న మాట రాకుండా సమర్థవంతమైన సరఫరా విధానాలని ఆచరించాలన్నారు. జలవనరుల శాఖ ఎస్ ఈ కె. నరశింహమూర్తి మాట్లాడుతూ రబీ సీజన్లో గోదావరి ద్వారా జిల్లాలో 2,65,081 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తు న్నామన్నారు. రబీ సాగుకు సంబందించి కోనసీమ జిల్లాలో చేపట్టిన సాగు వివరాలను వివరించారు. ఈ సమావేశంలో , జలవనరులు, డ్రైనేజ్ మరియు ఎత్తిపోతల పథకాల కార్యనిర్వహక డివిజనల్ ఇంజనీర్లు, ఆర్డీవోలు ఎం ముక్కంటి,వసంతరాయుడు, పి సింధు సుబ్రహ్మణ్యం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మోటూరు సాయి, జలవ నరుల శాఖ డీఈలు, ఏఈలు, సిపిఓ వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఇ కృష్ణారెడ్డి ప్రజాప్రతి నిధులు, రైతులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు :ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 25 ప్రజా పాలన ప్రతినిధి ని యోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా రోడ్డు నిర్మా ణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. శుక్రవారం డి ఎమ్.ఎఫ్ నిధులు రూ. 1 కోటి రూపాయలతో మం డలంలోని చిల్లకల్లు గ్రామం నుండి వత్సవాయి మం డలం భీమవరం గ్రామాల మధ్య గల 800 మీటర్ల బీ టీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు రంగారెడ్డి, అడ్వకేట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా పని చేయండి: రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 25 ప్రజాపాలన ప్రతినిధిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచేలా ఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ లో నూత నంగా నియమితులైన పులిచింతల ప్రాజెక్టు ఆపరేషన్ %ఒ% మెయింటెనెన్స్ సిబ్బంది పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయ భాను అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్.ఎస్పి గెస్ట్ హౌస్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ లో నూతనంగా నియమితులైన పులిచింతల ప్రాజెక్టు ఆ పరేషన్ %ఒ% మెయింటెనెన్స్ సిబ్బందికి నియామక ప త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకి పుష్పగుచ్చం అందజేసి శా లువతో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో పులిచింతల ప్రాజెక్టు ఈఈ శ్యామ్ ప్రసాద్, డీఈ కిషోర్, ఏఈఈ లు రాజు, రాజశేఖర్, ధరణి కు మార్, వెంకట్ రెడ్డి, విక్రమ్, మహాలక్ష్మి, శంకర్ నాయ క్, కెడిసిసి బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వై ఎస్ఆర్ సీపీ నాయకులు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పి.యఫ్ సమస్యల ను వెంటనే పరిష్కారించండి: ఎపిటిఎఫ్ (1938)



గుంటూరు , ప్రజాపాలన ప్రతినిధి: :- ఉమ్మడి గుంటూరు జిల్లా పరిదిలోని ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో గత రెండు సంవత్సరాల నుండి నమోదు కాకుండ పెండింగ్లో నున్న వాటిని వెంటనే నమోదు చేయాలనీ ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ,జిల్లా ముఖ్య కార్యనిర్వాహనాదికారి శ్రీ శ్రీ నివాసరెడ్డి గారిని కోరడమైనదనీ,జి ల్లా ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు తెలిపారు. అదే విదంగా ఇటివల బదలి అయిన ఉపాధ్యాయులకు వారి ఖాతాలకు వెంటనే. జమచేయాలనీ ,మార్చి ,2022 నుండి ఉపాధ్యాయుల జీతాల నుండి మినహాయింపు చేసిన సొమ్ములను వారి ఖాతాలో జమచేయాలనీ కోరగా,శ్రీయుత ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి గారు సానుకూలంగా స్పందించి,సంబందిత అదికారులను పిలిపించి,మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తామనీ హామీ ఇచ్చారు. అదే విధంగా జిల్లాపరిషత్ వెబ్సైట్ ను అప్ డేట్ చేస్తున్నామనీ,త్వరలో అన్ లైన్ లో ఉపాధ్యాయులు పరిశీలించుకునే విధంగా అప్ డెట్ చేయబడుతుందనీ తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ కట్టెబోయిన నరసింహారావు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ విజయానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ పి.రమేష్, సీనియర్ నాయుకులు శ్రీ యం.భాను, శ్రీ దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో వైసీపీ నుండి టిడిపిలోకి పలువురి చేరిక



గోకవరం ప్రజా పాలన ప్రతినిధితూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాదయాత్ర లో కృష్ణుని పాలెం గ్రామపంచాయతీలోని రామన్నపాలెం గ్రామానికి చేరుకున్నాక అదే గ్రామానికి చెందిన దొడ్డి సింహాచలం( చిన్న) అందు బోయిన బాపిరాజు,కర్రి.శ్రీనివాస్, మనిముక్కల.సునీల్, అండిబోయిన రమేష్ అండిబోయిన భాగ్యరాజు,అందు బోయిన. రాంబాబు, అందిబోయిన. పెద్ద అరవాలు,అండిబోయిన. జగదీశ్, సారేపల్లి. కృష్ణ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కన్నబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు వీరికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగరాతి. రాము, గండేపల్లి మండల అధ్యక్షులుపోతుల మోహన్రావు, పోసిన ప్రసాద్, మండిగ బాలాజీ, కృష్ణుని పాలెం ఉపసర్పంచ్ కిషోర్. కొంగరపు. రాజు, గోవిందు, . సూరిబాబు, గుండా. శివప్రసాద్, పాల్గొన్నారు.

## నరసింగ పాడు గ్రామంలో కలెక్టర్ పర్యటన





నగరికల్లు ప్రజాపాలన ప్రతినిధి (నవంబర్25): పల్నాడు జిల్లా నకరికల్లు మండలం:శ్రీయుత కలెక్టర్ %ఒ% జిల్లా మేజి స్ట్రేట్ పల్నాడు వారు మండలం లోని నరసింగ పాడు గ్రామము లోని %ాభౌజ% షెడ్ ప్రాంగణం లో కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో భాగంగా మండలం లోని అందరు హరిత రాయబారుల తో మాట్లాడినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నా స్వచ్ఛ సంకల్పం పథకం లో భాగంగా హరిత రాయబారులు కీలక పాత్ర పోషించు చున్నారని, గ్రామాలను పరిశుభ్రత గా యుంచుటలో వారి సేవ వెలకట్టలేనిదని తెలిపియున్నారు. అలాగే వారిలో మనో స్థైర్యం ను కలిగించి,వారిని ఆర్థికాభివృద్ధి సాధించుటకు తీసుకోవాల్సిన తగు చర్యలు పై మండల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరవల్లి ఎస్ఐగా యు ఎల్ సుబ్రమణ్యం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 25: బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్ స్టేషన్ ఏస్. ఐ గా యు ఎల్ సుబ్రమణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుడివాడ డీఎస్పీ ఆఫీస్ ఎస్సైగా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా వీరవల్లి ఎస్ఐ గా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వీరవల్లి స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రజల క్షేమాభివృద్ధికి పాటుపడుతూ లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రెండు కోణాల్లో ఎన్టీఆర్ క్యారెక్టర్



జూనియర్ ఎన్టీఆర్ తన తదుపరి సినిమాను మరికొన్ని రోజుల్లో మొదలు పెట్టబోతున్నాడు. దర్శకుడు కొరటాల శివ ఎన్టీఆర్ 30వ సినిమా కోసం ఇప్పటికే టీమ్ సభ్యులందరినీ కూడా ఫైనల్ చేసేసాడు. ఇటీవల అనిరుద్ రవిచందరన్ తో కూడా మ్యూజిక్ సిటింగ్స్ మొదలయ్యాయి. ఇక త్వరలో మొదటి షెడ్యూల్ మొదలు పెట్టడానికి యూనిట్ సభ్యులు కూడా రెడీ అవుతున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన అనేక రకాల అంశాలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాకు సంబంధించిన హీరో పాత్ర గురించి కూడా ఇప్పుడు ఒక విషయం చర్చల్లోకి వస్తోంది. ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా పవర్ ఫుల్ గా ఉండబోతుంది అని ఇదివరకే ఒక క్లారిటీ అయితే వచ్చింది. ఇక కథ విషయంలో కూడా ఈసారి మాస్ ఆడియోన్స్ ను మాత్రమే కాకుండా క్లాస్ ఆడియన్స్ కూడా ఆకట్టుకునే విధంగా కొరటాల శివ స్క్రిప్టు సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా అసలు కథలో మొదట హీరో ఒక క్లాస్ పర్సన్ గా కామన్ మ్యాన్ గా నీతి నిజాయితీతో కూడిన వ్యక్తిగా కనిపిస్తాడట. ఇక తర్వాత అతను ఒక లీడర్ గా మారి కొన్ని కార్పోరేట్ సంస్థల అన్యాయాన్ని ఎలా ఎదిరిమాచాడు అనేది హైలెట్ అవుతుందట. ఆ తర్వాత వైలెంట్ గా ఎలా మారాడు అనే పాయింట్ తో కథ కొనసాగుతుందట. అంటే ఊహించని ట్రాన్స్ఫర్మేషన్ తో హీరో క్యారెక్టర్ ను కొరటాల శివ హైలెట్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. కొంతవరకు క్లాస్ గా సైలెంట్ గా ఉన్న వ్యక్తి ఒక్కసారిగా క్రూరంగా అయిపోతే ఎలా ఉంటుంది అనే ప్రభావాన్ని కూడా సినిమాలో చాలా బలంగా చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటివరకు కొరటాల శివ సినిమాలలో హీరోలు చాలా సెటిల్ యాక్టింగ్ తోనే ఎక్కువగా ఆకట్టుకుంటూ వచ్చారు. పెద్దగా అరిచి హడావిడి చేయకుండా ఉండేలాగా అయినా హీరో పాత్రలను డిజైన్ చేస్తారు. సీన్ లో అవసరమైనప్పుడే వారి మాస్ ఆడియన్స్ కు నచ్చే విధంగా చూపిస్తూ ఉంటారు. ఇక ఎన్టీఆర్ ను మాత్రం రెండు కోణాల్లో ఈసారి హైలెట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ను అందుకుంటుందో చూడాలి.

## టాలెంటెడ్ డైరెక్టర్ ఈసారి సాలిడ్ హిట్ కొడతాడా..?



2020లో "హిట్: ది ఫస్ట్ కేస్" చిత్రంతో డైరెక్టర్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు శైలేష్ కొలను. నాని సమర్పణలో విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఈ చిత్రం హిట్ అయింది. కరోనా వైరస్ ప్రభావం పడినప్పటికీ.. ఓవరాల్ గా పర్వాలేదనిపించుకుంది. ఇక దర్శకుడిగా శైలేష్ తొలి సినిమాతోనే తన ప్రతిభను చాటుకున్నాడు. హోమిసైడ్ ఇంటర్వెన్షన్ టీమ్ అంటూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ నేపథ్యంలో శైలేష్ కు వెంటనే బాలీవుడ్ లో సినిమా చేసే అవకాశం దక్కింది. తన "హిట్" చిత్రాన్ని అదే పేరుతో దిల్ రాజు ప్రొడక్షన్ లో రాజ్ కుమార్ రావుతో హిందీలో రీమేక్ చేసాడు. ఈ ఏడాది జూలైలో విడుదలైన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే వివిధ కారణాల వల్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పనిచేయలేదు. దీంతో శైలేష్ బాలీవుడ్ ఎంట్రీ అనుకున్న విధంగా జరగలేదు. ఈ క్రమంలో ఇప్పుడు "హిట్: ది సెకండ్ కేస్" అంటూ వస్తున్నాడు టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్. వర్సటైల్ యాక్టర్ అడివి శేష్ ప్రధాన పాత్రలో ఈ సినిమా తెరకెక్కింది. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా పతాకంపై ప్రశాంతి తిపిర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటి వరకూ వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ లభించింది. 'హిట్ 2' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ చిత్రానికి మంచి బిజినెస్ జరిగినట్లుగా తెలుస్తోంది. డిసెంబర్ 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. అయితే దీన్ని ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. కాకపోతే ముందుగా తెలుగులో విడుదల చేసి.. ఆ తర్వాత సరైన డేట్ చూసి హిందీలోకి తీసుకెళ్లే ఆలోచనలో వున్నారు. "మేజర్" చిత్రంతో అడివి శేష్ పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. హిందీలో అతని సినిమాల పట్ల ఆసక్తి నెలకొంది. అందులోనూ క్రైమ్ థ్రిల్లర్ చిత్రాలకు అక్కడ ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. అందులోనూ ఇది ఇటీవలి సంచలనం సృష్టించిన శ్రద్ధా వాకర్ కేసుకి దగ్గరగా ఉన్న పాయింట్ తో తెరకెక్కించి. కాబట్టి ఇప్పుడు "హిట్ 2" సినిమా బాలీవుడ్ లో పనిచేసే అవకాశం ఉంది.

# కాబోయే భర్తతో ఆపిల్ బ్యూటీ హన్సిక



హిందీ టీవీ సీరియళ్లతో బాలనటిగా ఆరంగేట్రం చేసిన హన్సిక మోత్వానీ ఆ తర్వాత 'దేశముదురు' చిత్రంతో కథానాయికగా టాలీవుడ్ లోకి దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆరంగేట్రమే ఆపిల్ బ్యూటీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కానీ ఆ తర్వాత ఎందుకనో మెగా కాంపౌండ్ లో ఈ బ్యూటీకి సరైన అవకాశాలు రాలేదు. అదే క్రమంలో మంచు కాంపౌండ్ లో వరుస చిత్రాల్లో నటించింది. ఆ తర్వాత హన్సిక కెరీర్ జర్నీ గురించి తెలిసిందే. రామ్ సరసన కందిరీగతో హిట్టు వచ్చినా అదీ ఏమంత కలిసి రాలేదు. తెలుగులో ఆశించిన విజయాల్లేక తమిళంలో ఆఫర్ల కోసం ప్రయత్నించింది. అక్కడ శింబుతో ప్రేమాయణం బ్రేకప్ వగైరా వ్యవహారాలు తెలిసిందే. అదంతా అటుంచితే హిందీలోను హన్సిక కొన్ని సినిమాల్లో నటించినా కానీ స్టార్ డమ్ ని అందుకోలేకపోయింది. గత కొంతకాలంగా హన్సిక పెళ్లి గురించి అభిమానుల్లో ఆసక్తికర ముచ్చట సాగుతోంది. ఈ బ్యూటీ సినీరంగానికి వెలుపల ఇతర నాయికల్లానే ఒక బిజినెస్ మ్యాగ్నెట్ ని పెళ్లాడుతోంది. గత కొంతకాలంగా పెళ్లి ఏర్పాట్లలో తలమునకలుగా ఉంది హన్సిక కుటుంబం. తాజా నివేదికల ప్రకారం హన్సిక -సోహెల్ కొంతకాలంగా మంచి స్నేహితులు. సోహెల్ ముంబైకి చెందిన వ్యాపారవేత్త. ఈ జంట 2022 డిసెంబర్ లో రాజస్థాన్ లో వివాహం చేసుకోనున్నట్లు సమాచారం. ఇప్పటికే హన్సికతో హబ్బీ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తాజాగా హన్సిక మోత్వాని తన పెళ్లికి ముందు కాబోయే భర్త సోహెల్ కతురియాతో మాతా కీ చౌకీలో అద్భుతంగా కనిపించింది. ముంబైలోని తన మాతా కీ చౌకీలో హన్సిక మోత్వాని ఎరుపు రంగు చీర కాంబినేషన్ బ్లౌజులో అత్యంత అందమైన వధువు మురిపించింది. ఇంతకుముందు హన్సిక తన ఇంటి నుండి ఫంక్షన్ కోసం బయలు దేరినప్పుడు కెమెరాలకు ఫోజులిచ్చింది. ఇప్పుడు ఆ అరుదైన ఫోటోలు ఆన్ లైన్ లో హల్ చల్ చేస్తున్నాయి. దీనికి ముందే హన్సిక మోత్వాని ఈఫిల్ టవర్ వద్ద తన డ్రీమ్ బోయ్ ప్రపోజల్స్ కి సంబంధించిన ఫోటోషూట్ ని కూడా అభిమానులకు షేర్ చేయగా వైరల్ అయ్యాయి. తాజాగా పెళ్లి వేడుకలో భాగంగా హన్సిక తన కాబోయే భర్త సోహెల్ కతురియా సరసన నిలబడి రొమాంటిక్ గా నవ్వుతూ కనిపించింది. ఆ ఇద్దరు ఎరుపురంగు దుస్తుల కాంబినేషన్ తో వేదికకు కొత్త గ్లింప్స్ ని తెచ్చారు. వరుడు సోహెల్ కూడా మిర్రర్ వర్క్ ఉన్న ఎర్రటి కుర్తా ధరించి హన్సిక నడుముపై చేయి వేసి లాలనగా తననే చూస్తూ ఫోజిచ్చాడు. మరో ఫోటోలో ఈ జంట ఒక అతిథితో కలిసి కనిపించారు.

# కిరణ్ అబ్బవరం చేతిలో ఇన్ని ప్రాజెక్ట్ లా?



కరోనా కారణంగా ఓటీటీల ప్రభావం బాగా పెరిగింది. థియేటర్లలో కంటెంట్ వున్న సినిమాలకే ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. అయినా సరే గతంతో పోలిస్తే కరోనా తరువాతే రికార్డు స్థాయిలో సినిమాలు.. వెబ్ సిరీస్ ల నిర్మాణం జరుగుతుండటం గమనార్హం. మెగాస్టార్ చిరంజీవి నుంచి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరకు ఏ హీరో కూడా ప్రస్తుతం ఖాళీగా లేడు. అప్ కమింగ్ హీరోలు కూడా రెండు మూడు సినిమాలతో బిజీగా వున్నారంటే పరిస్థితి ఎంతగా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే మేకర్స్ కిది గోల్డెన్ టైమ్ గా మారింది. టాలెంట్ ప్రేక్షకులని మెప్పించగల స్టోరీ.. ఆ స్టోరీని తెరపైకి తీసుకురాగల నిర్మాత లభిస్తే సినిమా పట్టాలెక్కేస్తోంది. గతంలో సినిమాలు చేయలేకపోయిన వాళ్లు కూడా ఇప్పుడు తాము అనుకున్న చిన్న పాయింట్ తో కూడా సినిమా చేసేస్తున్నారు. దీంతో ప్రతీ ఒక్కరూ బిజి బిజీగా మారిపోయారు. ఈ క్రమంలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కూడా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్ లతో ఫుల్ బిజీ అని తెలుస్తోంది. రాజావారు రాణిగారు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన కిరణ్ అబ్బవరం ఈ మూవీతో మంచి పేరు తెచ్చుకున్నాడు.

# టాలీవుడ్ పై కన్నేసిన మరో బాలీవుడ్ టాప్ బ్యూటీ



ఇటీవల సీన్ అంతా రివర్సులో ఉంది. బాలీవుడ్ అంటే ఒకప్పుడు గొప్ప.. ఇప్పుడు కాదు. బాలీవుడ్ హీరోలు గొప్ప వాళ్లే అయినా .. ఇప్పుడు కాదు! బాహుబలి ఫ్రాంఛైజీ ఘనవిజయం తర్వాత పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ ఓ వెలుగు వెలుగుతోంది. బాలీవుడ్ కంటే ఎక్కువ సక్సెస్ రేటుతో దూసుకెళుతోంది. ఇటీవలి కాలంలో అనూహ్యంగా తెరపైకి వచ్చిన తొలి ముగ్గురు పాన్ ఇండియా స్టార్లుగా ప్రభాస్- రామ్ చరణ్- ఎన్టీఆర్ క్రేజీ లైనప్ తో దూసుకెళుతున్నారు. మహేష్- పవన్ కూడా ఈ రేసులోకి చేరుతున్నారు. 50 ప్లస్ లో ఉన్న ఖాన్ ల త్రయం లేదా ఖిలాడీ హీరోలతో నటించే కంటే ఇప్పుడు సీన్ లోకి దూసుకొచ్చిన టాలీవుడ్ యంగ్ ట్యాలెంట్ ని ఎంపిక చేసుకునేందుకు ఎవరూ వెనకాడడం లేదు. అటు హిందీ దర్శకనిర్మాతలకు ఇప్పుడు తెలుగు హీరోలు కీలకంగా మారుతున్నారు. వారి ఎంపికలు ఇటువైపు మరలాయి. అంతేకాదు.. ఇటీవలి కాలంలో బాలీవుడ్ కథానాయికల ఆలోచనా ధోరణి కూడా మారింది. ఇంతకుముందు దక్షిణాది హీరోల సరసన నటించాలంటే కొంత బెట్టు చేసేవారు. తొలి ఆప్షన్ గా హిందీ పరిశ్రమనే పరిగణించేవారు. ఆ రకంగా చాలా మంది తెలుగు -తమిళంలో ఆఫర్లు వచ్చినా భారీ పారితోషికాలు డిమాండ్ చేసి లైట్ తీస్కునేవారు. కానీ ఇప్పుడలా కాదు. తెలుగు సినిమాలో నటిస్తే వచ్చే క్రేజు వేరుగా ఉంటోంది. పాన్ ఇండియా క్రేజ్ తో వెలిగిపోయేందుకు ఆస్కారం కనిపిస్తోంది. ప్రస్తుతం తెలుగు అగ్ర హీరోలు భారీ పాన్ ఇండియా లైనప్ తో హిందీ హీరోలకు రఫ్ కాంపిటీటర్స్ గా మారారు. దీంతో దీపిక పదుకొనే- ఆలియా-విద్యా బాలన్ లాంటి అగ్ర కథానాయికలే తెలుగు హీరోల సరసన నటించేందుకు వెనకాడలేదు. మునుముందు చాలామంది అగ్ర హీరోయిన్లు తెలుగు పరిశ్రమవైపు చూస్తున్నారు. తాజా సమాచారం మేరకు సోనాక్షి సిన్హా టాలీవుడ్ లో అడుగుపెట్టేందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని తెలిసింది. సోనాక్షి ప్రస్తుతం సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'హీరామండి'లో తన పనిని ముగించే పనిలో బిజీగా ఉంది. హైదరాబాద్ లో ఈ మూవీ చిత్రీకరణ సాగుతోంది. ఇంతలోనే తదుపరి నందమూరి బాలకృష్ణ సరసన అవకాశం అందుకుందని.. తెలుగు సినిమాలో అరంగేట్రానికి రంగం సిద్ధం చేసుకుందని హిందీ మీడియాల్లో కథనాలు వైరల్ అవుతున్నాయి.






# మురగదాస్ సూపర్ హీరోపై పడ్డాడా?



'మానాడు' విజయంతో శింబు మళ్లీ సక్సెస్ ట్రాక్ లో పడ్డాడు. కొన్నాళ్ల పాటు వరుస పరజయాల్లో ఉన్న శింబుకి 'మానాడు 'విజయం ఊరటనిచ్చింది. ప్రస్తుతం 'పతు తలా' అనే ఓ చిత్రంలో నటిస్తున్నాడు. షూటింగ్ సహా అన్నిపనులు పూర్తిచేసి వచ్చే ఏడాది రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు శింబు-స్టార్ మేకర్ మురగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా తెరకెక్కుతుం దని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఇద్దరి మధ్య కథా చర్చలు ముగిసాయని సెట్స్ కి వెళ్లడమే ఆలస్యమని ప్రచారం సాగింది. అలాగే లేడీ దర్శకురాలు సుధ కొంగర తోనూ శింబు ఓ సినిమా చేస్తున్నట్లు అంతే జోరుగా ప్రచారం సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం మురగదాస్ ప్రాజెక్ట్ లాక్ అయినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్టోరీ లైన్ సైతం లీకైంది. శింబు కోసం మురగాస్ ఏకంగా సూపర్ హీరో కథనే సిద్ధం చేసారుట. శింబు ని సూపర్ హీరోగా మలుస్తూనే.. తనదైన మార్క్ ఎంటర్ టైనర్ గా ఆవిష్కరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు సమాచారం. ఇక మురగదాస్ సక్సెస్ అందుకుని నాలుగేళు అవుతుంది.. 2018లో విజయ్ హీరోగా సర్కార్ తెరకెక్కించి హిట్ అందుకున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com